వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
VOICE OF PRAJALU
తెలుగు దినపత్రిక
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
ఆదివారం, మార్చి 1, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## బుర్జ్ ఖలీఫాను ఖాళీ చేయించిన ప్రభుత్వం

దుబాయ్‌లోని ప్రపంచంలోని అత్యంత ఎత్తైన భవనం బుర్జ్ ఖలీఫాను అక్కడి ప్రభుత్వం ఖాళీ చేయించింది. అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు కలిసి ఇరాన్ మీద దాడులకు పాల్పడుతోన్న విషయం తెలిసిందే. దీనితో ఇరాన్ యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌పై బాలిస్టిక్ క్షిపణిలను ప్రయోగించింది. ఈ క్రమంలో బుర్జ్ ఖలీఫా నుంచి ప్రజలను ఖాళీ చేయించారు. అమెరికా సైనిక సిబ్బందికి స్థావరంగా ఉన్న అల్ దఫ్రా వైమానిక స్థావరాన్ని ఇరాన్ దళాలు లక్ష్యంగా చేసుకోవడంతో అబుదాబి, దుబాయ్‌లలో బాంబుల మోత మోగింది. దుబాయ్‌లో భారీ పేలుడు శబ్ధం వినిపించిందని, అయితే ఆ శబ్ధం క్షిపణి దాడి వల్ల జరిగిందా లేక మరేదైనా కారణమా తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు. దుబాయ్ బీచ్‌ల నుంచి దోహా వీధుల వరకు పేలుళ్ల శబ్దాలు వినిపించడంతో ఇరాన్ ఒకేసారి వివిధ దేశాలలోని అమెరికా లక్ష్యాలపై దాడులు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. యూఏఈ రాజధాని అబుదాబీలో సీఎన్ఎన్ విలేకరులు పేలుళ్ల శబ్దాలు విన్నారు.

# ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి?

**ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా భీకర దాడులు.. దద్దరిల్లుతున్న టెహ్రాన్, ఇతర నగరాలు**

- భారీగా క్షిపణులు, బాంబు దాడులు
- ఖమేనీ తదితరులే లక్ష్యంగా వేట
- పలువురు కీలక కమాండర్ల మృతి!
- స్కూలుపై దాడి, 85 మంది బలి
- మృతులు 200, క్షతగాత్రులు 700
- భారీగా ప్రతిదాడులకు దిగిన ఇరాన్
- ఇజ్రాయెల్‌పై క్షిపణులు, డ్రోన్ల వర్షం
- అమెరికా గల్ఫ్ స్థావరాలపై దాడులు
- బహ్రెయిన్, యూఏఈ, ఖతర్, సౌదీ సహా ఆరేడు దేశాల్లో పేలుళ్లు



దుబాయ్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించారని ప్రకటించారు. ఆయన ఖమేనీను "చరిత్రలో అత్యంత దుష్టులలో ఒకరు" అని పేర్కొన్నారు. ఇది "ఇరాన్ ప్రజలకు మాత్రమే కాదు అమెరికన్లకు, ప్రపంచంలోని అనేక దేశాల ప్రజలకు న్యాయం" జరిగిందని అన్నారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా శనివారంనాడు చేపట్టిన దాడుల్లో ఇరాన్ రక్షణ మంత్రి అమిర్ నాసిర్జాదే మృతి చెందినట్టు తెలుస్తోంది.

2లో



## వేట్లపాలెం ఘటనలో భారీ విస్ఫోటనం..

**23 మంది సజీవ దహనం..**

**9 మందికి తీవ్ర గాయాలు**

- ఆ సమయంలో మందు గుండు తయారీలో 30--40 మంది వరకు కూలీల నిమగ్నం
- చెవులు చిల్లులు పడేలా ఏకధాటిగా రెండు గంటలపాటు పేలుళ్లు
- 20--30 అడుగుల ఎత్తున ఎగిరిపడ్డ తలలు.. కాళ్లు.. చేతులు.. మొండేలు
- ఘటనా స్థలిని పరిశీలించిన సిఎం చంద్రబాబు.. మృతుల కుటుంబాలకు 20లక్షల చొప్పున సాయం
- క్షతగాత్రులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో పూర్తి చికిత్స.. బాణాసంచా తయారీ కేంద్రాల్లో పక్కాగా నిబంధనలు
- పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం



2లో

**కాకినాడ,ప్రభాత సూర్య :** కాకినాడ జిల్లా వేట్లపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 21కు చేరింది. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. మరో 9మంది తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు.అయితే, వేట్లపాలెంలో బాణసంచా ప్రమాద స్థలిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వాహనంలో వేట్లపాలెం చేరుకున్నారు. బాణసంచా పేలుడు బాధిత కుటుంబాలను పరామర్శించారు.

## భగభగలు.. వడగాలులు

ఈ వేసవిలో అత్యధిక వేడిమి రోజులే ఉండే చాన్స్

ఏప్రిల్ మొదటి వారం నుంచే 40 డిగ్రీలు

దాటనున్న గరిష్ట ఉష్ణోగ్రతలు... మే నెలలో గరిష్టంగా

44 నుంచి 46 డిగ్రీ సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు

హైదరాబాద్: వేసవి భగభగలు తీవ్రమవుతున్నాయి. ప్రస్తుతం సాధారణ స్థితిలో నమోదు కావాల్సిన

2లో

## భూదాన్ భూములు వ్యవహారంలో సంయమనం పాటించండి

అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా కలెక్టర్‌కు ఆదేశం

పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చి ప్రభుత్వం అండగా ఉంటుంది

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

హైదరాబాద్: ఖమ్మం జిల్లాలో భూదాన్ భూముల వ్యవహారంలో

2లో

## రేవంత్ రెడ్డి నిర్ణయంపై హరీశ్ రావు ప్రశంసలు

**శారదాపీఠంకు కేటాయించిన భూములు పీఠానికే చెందేలా సీఎం ఆదేశాలు**

**ముఖ్యమంత్రి ఆదేశాలు శుభపరిణామమన్న ముఖ్యమంత్రి**

**రేవంత్ రెడ్డికి అమ్మారు ఇప్పటికైనా సరైన బుద్ధి ప్రసాదించారన్న హరీశ్ రావు**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఒక నిర్ణయంపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హర్షం వ్యక్తం

## పేలుడు ఘటన తరవాత యజమాని పరార్

**మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ**

**వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం**

**44మందికి 5 లక్షల చొప్పున సాయం అందచేత**

**సచివాలయంలో బాధిత కటుఉంబాలకు నేరుగా చెక్కులు**

**ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పిన సిఎం రేవంత్**



**హైదరాబాద్,ప్రభాత సూర్య :**మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సీఎం రేవంత్‌రెడ్డి పరిహారం పంపిణీ చేశారు. 44 మంది మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం పంపిణీ చేశారు. గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున సాయం అందజేశారు.

2లో

## అది ముస్లిం లీగ్‌మావోయిస్టు కాంగ్రెస్

- కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం
- రాజస్తాన్‌లో అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభం
- హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌కు శ్రీకారం

2లో

## రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

కింగ్ కోఠి ఆస్పత్రిలో ప్రారంభించిన మంత్రి దామోదర

ఆడపిల్లలను క్యాన్సర్ బారినుంచి రక్షించే ప్రక్రియ

తల్లిదండ్రులు ఇందుకు ముందుకు రావాలన్న మంత్రి దామోదర



# రేవంత్ రెడ్డి నిర్ణయంపై హరీశ్ రావు ప్రశంసలు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. కోకాపేటలోని శారదాపీఠంకు కేటాయించిన భూములను తిరిగి పీఠానికే కొనసాగించాలని ఆదేశాలు ఇవ్వడంపై హరీశ్ రావు స్పందించారు. ముఖ్యమంత్రి ఆదేశాలు శుభపరిణామమని అన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.కోకాపేటలో శారదా పీఠం భూములను జలమండలికి కేటాయించిన నిర్ణయాన్ని రద్దు చేయడం రాజ శ్యామలాదేవి అమ్మవారి కృపతో జరిగిన ధర్మ విజయమని, ఇది భక్తుల విజయమని పేర్కొన్నారు. ఆ అమ్మవారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సరైన బుద్ధి ప్రసాదించారని అన్నారు.అదే సమయంలో, ఎలాంటి స్పష్టమైన ప్రజాప్రయోజన ప్రతిపాదిక లేకుండా పర్యావరణ నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ఖజానాకు తూట్లు పొడుస్తూ నామినేషన్ పద్ధతిలో మీ అల్లుడి అనుయాయులకి హెచ్ఎండీఏ ద్వారా కేటాయించిన 17 ఎకరాల భూమి సంగతి ఏమిటని హరీశ్ రావు ముఖ్యమంత్రిని నిలదీశారు. ఆ భూమిలో కొనసాగుతున్న క్రషర్ యూనిట్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రయోజనాలకు వ్యతిరేకంగా తీసుకునే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు.

# వేట్లపాలెం ఘటనలో 23 మంది సజీవ దహనం..

(మొదటి పేజీ తరువాయి)

పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. పేలుడు ఘటన తీరును అధికారులు సీఎంకి వివరించారు. ఈ ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబు, బాధితులకు అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామని మాటిచ్చారు. అలాగే మృతుల కుటుంబాల పిల్లల విద్య బాధ్యతను పూర్తిగా ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. వారి చదువు పూర్తయ్యే వరకు అవసరమైన అన్ని ఖర్చులనూ భరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ఎంత ఖర్చయినా మెరుగైన వైద్యం అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వైద్య సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. ఆర్డీవో, డీఎస్పీ, అగ్నిమాపక శాఖాధికారి, కార్మిక శాఖ అధికారులను సస్పెండ్ చేసినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. బాధ్యతల నిర్వహణలో విఫలమైన వారిపై మరింత కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రమాదానికి కారణమైన బాణసంచా వ్యాపారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. వారి ఆస్తులను జప్తు చేసి బాధితులకు అందజేస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. గత ఏడాది కొమరపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటన తర్వాత ప్రభుత్వం ఒక ప్రత్యేక పాలసీ రూపొందించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ పాలసీని పూర్తిగా అమలు చేసి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం అందించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. బాధితుల పట్ల ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు.సిఎం వెంట హోంమంత్రి అనిత, బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఉన్నారు.

# ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి?

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా--ఇజ్రాయెల్ సంయుక్త ఆపరేషన్‌లో ఖమేనీ నివాస సముదాయంపై 30 బాంబులు వేశారని ఇజ్రాయెల్ ఛానల్ 12 నివేదిక తెలిపింది. ఇజ్రాయెల్ ప్రధాని నెటాన్యాహు కూడా ఖమేనీ మరణించి ఉండవచ్చన్న సంకేతాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. అయితే, ఇరాన్ విదేశాంగ మంత్రి చీదీజ చీవఘంతో మాట్లాడుతూ, "ఖమేనీ బతికే ఉన్నారు, నాకు తెలిసినంతవరకు అందరు ఉన్నతాధికారులు సురక్షితంగానే ఉన్నారు" అని తెలిపారు. దీదీజకి ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బకాయీ మాట్లాడుతూ, "ఏదైనా ధృవీకరించే స్థితిలో లేను, కానీ దేశం మొత్తం జాతీయ సమగ్రతను కాపాడడంపై దృష్టి పెట్టింది" అని అన్నారు. అమెరికా అనూంత పనీ చేసింది. పశ్చిమాసియాను మరోసారి రణరంగంగా మార్చింది. మిత్ర దేశం ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై శనివారం భారీ స్థాయిలో దాడులకు దిగింది. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'పేరిట అమెరికా, 'ఆపరేషన్ రోరింగ్ లయన్'పేరుతో ఇజ్రాయెల్ రణన్నినాదం చేశాయి. శనివారం ఉదయం ఇరాన్ రాజధాని టెహ్రాన్‌తో పాటు పలు ప్రాంతాలపై క్షిపణులు, బాంబు దాడులతో విరుచుకుపడ్డాయి. ముఖ్యంగా ఉత్తర టెహ్రాన్‌లో 30కి పైగా ప్రంతాలపై ఒకేసారి దాడులకు దిగాయి. ఇరాన్ నాయకత్వాన్నే లక్ష్యం చేసుకున్నట్టు ఇరు దేశాలూ ప్రకటించాయి. సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ (86), అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో పాటు ఇతర అగ్ర నేతలే లక్ష్యంగా దాడులు కొనసాగాయి. తొలి పేలుళ్లు ఖమేనీ, పెజెష్కియాన్ నివాసాలు, కార్యాలయాల సమీపంలోనే చోటుచేసుకున్నాయి. అప్పటికే ఖమేనీ, పెజెష్కియాన్‌ను సురక్షిత ప్రాంతానికి తరలించినట్టు ఇరాన్ వర్గాలు పేర్కొన్నా, పలువురు ఇరాన్ కీలక సైనిక కమాండర్లు, నేతలు దాడుల్లో మరణించినట్టు చెబుతున్నారు. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ ప్రధాన కార్యాలయ భవనంపై జరిగిన భారీ క్షిపణి దాడులు ఈ వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. టెహ్రాన్‌తో పాటు ఇరాన్‌వ్యాప్తంగా పలు నగరాలు పేలుళ్లతో దద్దరిల్లిపోతున్నాయి. టెహ్రాన్‌లో ఎక్కడ చూసినా దట్టమైన పొగ వెలువడుతోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడికి దిగడం 8 నెలల్లో ఇది రెండోసారి.

# భూదాన్ భూములు వ్యవహారంలో సంయమనం పాటించండి

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్న ప్రచారం పట్ల ఆవేశానికి లోనుకాకుండా కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించాలని కోరుతున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఈ విషయంలో దుష్ప్రచారం చేస్తున్న కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు, సోషల్ మీడియా వ్యక్తుల పై కేసులు పెట్టాల్సిన అవసరం లేదు. పేదల పట్ల మన నిబద్ధత, మానవీయ కోణం రేపటి నాడు స్పష్టమయ్యాక వాళ్లు కూడా ప్రభుత్వ చర్యను సమర్ధించాల్సిన పరిస్థితి వస్తుంది. భూదాన్ భూముల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో గూడు ఇచ్చే బాధ్యత నాది. పేదల సంఘం ముసుగులో విలువైన ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు అన్యాక్రాంతం చేసి, పేదలను అడ్డు పెట్టుకుని సొమ్ము చేసుకుంటుంటే బాధ్యత గల ప్రభుత్వంగా చూస్తూ ఊరుకోదు. అక్రమార్కుల పై చర్యల విషయంలో ఎంత కఠినంగా ఉంటామో, పేదల విషయంలో అంతే మానవీయంగా ఉంటాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వంలో ఏ పేదవాడికి అన్యాయం జరగదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి, గృహ ప్రవేశాలు చేయించే బాధ్యత నేను తీసుకుంటాను. అక్రమార్కుల చేతిలో మోసపోయి, హక్కు లేని భూమిలో, కబ్జాదారుల్లాగా బతకాల్సిన ఖర్మ పేదలకు లేదు. గత ఆరేడేళ్లుగా భూదాన్ భూముల్లో కనీస సదుపాయాలు లేని దుర్భర పరిస్థితుల్లో పేదలు బతుకుతున్నారు. కరెంట్, డ్రైనేజీ, తాగేందుకు కనీసం మంచినీటి వసతి, సరైన రోడ్లు కూడా లేని దుస్థితి అక్కడ ఉంది. కొందరు కబ్జాదారుల చర్యలతో అన్యాక్రాంతమైనందువల్ల అక్కడ కనీస సదుపాయాలు కూడా కల్పించలేని పరిస్థితి ప్రభుత్వానికి ఉంది. ఈ ప్రభుత్వంలో పేదలు ఇంత దుర్భర బతుకులు బతకాల్సిన అవసరం లేదు.

# పేలుడు ఘటన తరవాత యజమాని పరార్

(మొదటి పేజీ తరువాయి)

గతేడాది నవంబర్ 17న మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవదహనమైన విషయం తెలిసిందే. మక్కా నుంచి బయలుదేరిన బస్సు ముందు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మదీనా ప్రమాదం గురించి తెలియగానే సహాయ చర్యలపైన కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ప్రస్తావించారు. మంత్రి అజారుద్దీన్‌ను వెంటనే మదీనా పంపించానుని గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దేశం బయట జరిగే ప్రమాదాలకు ప్రభుత్వాలు పరిహారం చెల్లించదని.. కానీ బాధితుల కుటుంబాల పరిస్థితి చూసి సహాయం ప్రకటించామని అన్నారు. నాంపల్లి అగ్నిప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని ప్రజకు కలిగించామని చెప్పుకొచ్చారు. అందుకే కుటుంబాలను సెక్రటేరియట్‌కి పిలిచి పరిహారం అందించామని వివరించారు. ఇది ప్రజల ప్రభుత్వమని.. ఆందోళన చెందొద్దని అన్నారు. ప్రజల కష్టం, ఆనందంలో మీతో ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ ప్రభుత్వం మీది.. ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదు.. మీకు అండగా ఉంటామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మదీనాలోప్రమాదఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనాకుపంపామని సీఎం గుర్తు చేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకుతక్షణమే పాస్‌పోర్టులు, వీసాలు ఇప్పించి మదీనాపంపించామన్నారు. అక్కడిభారత్ కాన్సులేట్, సౌదీ ప్రభుత్వంతో చర్చించి మృతిచెందిన వారి అంత్యక్రియలు జన్నుతుల్బఖీలోచేయించామన్నారు. ఈ చెక్కులను ఇళ్లకు పంపించవచ్చని.. కానీ మీ అందరితోకలవాలని... మీకు అండగాఉంటామనే భరోసాకల్పించాలనే ఉద్దేశంతోనే సచివాలయానికి పిలిపించామని సీఎం అన్నారు. ముస్లిం సోదరులతో తనకున్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాను కొడంగల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన 2009సంవత్సరం నుంచి నియోజకవర్గంలోని అయిదు మండలాల నుంచి ఒకొక్కరి చొప్పున ఏటా అయిదుగురిని తన సొంత ఖర్చులతో హజ్ యాత్రకుపంపుతున్నానని సీఎం తెలిపారు. వారిని ఎంపిక చేసే బాధ్యత స్థానిక ముస్లిం మతపెద్దలకేఅప్పజెప్పానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, హజ్కమిటీఛైర్మన్ ఖుస్రో పాషా, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ ఛైర్మన్ఫహీంఖురేషి, రాష్ట్ర మైనార్టీ ÷నాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

## కింగ్ కోఠి ఆస్పత్రిలో ప్రారంభించిన మంత్రి దామోదర

## ఆడపిల్లలను క్యాన్సర్ బారినుంచి రక్షించే ప్రక్రియ

## తల్లిదండ్రులు ఇందుకు ముందుకు రావాలన్న మంత్రి దామోదర

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: హైదరాబాద్ కింగ్ కోఠి హాస్పిటల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం ప్రారంభించారు. వ్యాక్సిన్ వేయించుకున్న బాలికలకు మంత్రి వ్యాక్సినేషన్ సర్టిఫికెట్లను అందజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. నేటి నుంచి 3 నెలల వరకూ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగనున్నది. తొలి నెల రోజుల వరకూ ప్రభుత్వ జనరల్ హాస్పిటళ్లు, ఏరియా హాస్పిటళ్లు, కమ్యునిటీ హెల్త్ సెంటర్లలో అందుబాటులో వ్యాక్సినేషన్ ఉండనున్నది.. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ అందుబాటులోకి రానున్నది. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ ఈ రోజు మనం ఆరోగ్య రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించుకున్నాం అన్నారు. ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టుకున్నాం అన్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తోంది.దురదృష్టవశాత్తు, మన రాష్ట్రంలో కూడా ఏటా 55,000 నుండి 60,000 క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య మరో 10శాతం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి మన ప్రభుత్వం ఒక సమగ్ర క్యాన్సర్ పాలసీని రూపొందించింది. కేన్సర్ వైద్య సేవలు కేవలం హైదరాబాద్ కే పరిమితం కాకుండా, ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల్లో కూడా ఇప్పుడు కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేశాం.వ్యాధిని ముందే గుర్తించడానికి మొబైల్ స్క్రీనింగ్ యూనిట్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఆరోగ్య మహిళ క్లినిక్‌ల ద్వారా మహిళలకు విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నాం. త్వరలోనే క్యాన్సర్‌ను నోట్ఫి÷బుల్ డిసీజ్‌గా ప్రకటించి, వ్యాధి నియంత్రణకు మరింత పకడ్బందీ చర్యలు తీసుకోబోతున్నాం. కేన్సర్ చికిత్సా రంగంలో ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారిని సలహాదారుగా నియమించు కుని, ఆయన సలహాలు, సూచనలతో కేన్సర్ కట్టడికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ కేన్సర్ రెండవ స్థానంలో ఉంది.మన రాష్ట్రంలో ఏటా సగటున 3,200 మంది మహిళలు ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ప్రపంచంలో ముందస్తుగా నివారించగలిగే ఏకైక క్యాన్సర్ ఇదే. ఈ క్యాన్సర్ 99.7శాతం మంది పేషెంట్లకు హ్యూమన్ పాపిలోమా అనే వైరస్ వల్లే వస్తుంది. ఆ వైరస్‌ను అంతం చేయడానికే... ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్రవ్యాప్తంగా వ్యాక్సినేషన్ డ్రైవ్ మనం ప్రారంభించుకున్నాం. ఈ డ్రైవ్‌లో భాగంగా, 14 ఏళ్లు నిండి, 15 ఏళ్లు లోపు ఉన్న బాలికలందరికీ మనం వ్యాక్సిన్ వేయబోతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.5 నుండి 4 లక్షల మంది బాలికలకు రాబోయే 3 నెలల్లో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుంది. బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ 'గార్డాసిల్' వ్యాక్సిన్ ఒక్క డోసు వేసుకోవాలంటే 3,000 నుండి 4,000 రూపాయలు అవుతుంది.

# భగభగలు.. వడగాలులు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: వేసవి భగభగలు తీవ్రమవుతున్నాయి. ప్రస్తుతం సాధారణ స్థితిలో నమోదు కావాల్సిన ఉష్ణోగ్రతలు ఒకట్రెండు డిగ్రీల సెల్సియస్ మేర అధికంగా నమోదవుతుండగా రానురాను తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా మార్చి నుంచి మే మధ్య కాలాన్ని వేసవి సీజన్‌గా పరిగణిస్తాం. ఈ ఏడాది వేసవి ఉష్ణోగ్రతలు ఫిబ్రవరి రెండో వారం నుంచే ప్రారంభమయ్యాయి. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో సాధారణం, అంతకంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో మాత్రం సాధారణం కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ ఏడాది వేసవి సీజన్‌లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. గతేడాది నవంబర్ నుంచి ఫిబ్రవరి మధ్యనున్న చలికాలంలో ఉష్ణోగ్రతలు భారీగా పతనం కావడం, ఎక్కువ రోజులు అత్యంత తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడం, దీనికితోడు చలి తీవ్రత కూడా అధికంగా ఉండగా ఈ ఏడాది వేసవిలో ఇదే తరహాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడం, వేడితో కూడుకున్న రోజులు ఎక్కువగా ఉండే అవకాశాలున్నట్లు నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలో గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు ప్రస్తుతం సాధారణ స్థితిలోనే ఉన్నాయి. రానున్న మూడు రోజులు సాధారణ ఉష్ణోగ్రతలే నమోదవుతాయని వాతావరణ శాఖ చెబుతోంది.

# అది ముస్లిం లీగ్‌మావోయిస్టు కాంగ్రెస్

జైపూర్/సనంద్: విపక్ష కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి నిప్పులు చెరిగారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సులో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పేసి నిరసన తెలపడం పట్ల ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రపంచ దేశాల ఎదుట మనదేశాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి ఏ ఒక్క అవకాశాన్ని కూడా కాంగ్రెస్ వదులుకోవడం లేదని మండిపడ్డారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్‌సీ) నేడు ముస్లింలీగ్‌మావోయిస్టు కాంగ్రెస్(ఎంఎంసీ)గా మారిందంటూ ధ్వజమెత్తారు. ముస్లిం లీగ్ వల్ల భారతదేశం ముక్కలైందని చెప్పారు. నేడు కాంగ్రెస్ కూడా అదే తరహాలో వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. మావోయిస్టుల దారిలోనే నడుస్తూ దేశంపై దాడి చేస్తోందని విమర్శించారు. ప్రధాని మోదీ శనివారం రాజస్తాన్‌లోని అజ్మీర్‌లో పర్యటించారు. రూ.16,600 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. దేశవ్యాప్తంగా జరిగే హ్యూమన్ ప్యాపిలో మా వైరస్(హెచ్‌పీవీ) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రధానమంత్రి ప్రసంగించారు. ప్రపంచ దేశాలు మన దేశం గురించి గొప్పగా మాట్లాడినప్పుడు ప్రతి భారతీయుడి హృదయం గర్వంతో ఉప్పొంగిపోతుందని అన్నారు. కానీ, కాంగ్రెస్ మాత్రం విదేశీయుల ఎదుట భారతదేశాన్ని కించపర్చడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. ఆ పార్టీ ఎన్నికల్లో వరుసగా ఓడిపోతూనే ఉందన్నారు.



అది తట్టుకోలేక దేశ ప్రతిష్టను దెబ్బతీస్తూ ప్రతీకా రం తీర్చుకుంటోందని దుయ్యబట్టారు. దేశాన్ని కించపర్చడం, సైనిక దళాలను బలహీనపర్చడం కాంగ్రెస్‌కు అలవాటేనని పేర్కొన్నారు. రాజస్తాన్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అవినీతి, పేపర్ లీక్ వార్తలు నిత్యం వచ్చేవని గుర్తుచేశారు.

వాయిస్ టుడే
ఆదివారం, మార్చి 1, 2026

# న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హైస్కూల్లో సైన్స్ డే కార్యక్రమం




వరంగల్ (వాయిస్‌టుడే) ఫిబ్రవరి 28 : అండర్ రైల్వే గేట్ కరీమాబాద్ లో గల న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమన్ హై స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శనివారం సైన్స్ ఫెయిర్ మరియు కల్చరల్ ఫెస్ట్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ మరుపల్లి రవి, ప్రత్యేక అతిథిగా వరంగల్ జిల్లా వడుప్సా గౌరవ అధ్యక్షులు శ్యామ్ లుహాజరయ్యారు. కార్యక్రమం లో కార్పొరేటర్ మరుపల్లి రవి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికీ తీయడమే సైన్స్ ఫెయిర్ కార్యక్రమం అని అన్నారు. శ్యామ్ మాట్లాడుతూ నిత్యం తరగతి గదిలో మాత్రమే పాఠ్యాంశాలను బోధించడం కాకుండా ప్రయోగాత్మకంగా పరిశీలనలలో భాగంగా విజ్ఞానో ఉత్పత్తికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ అధ్యక్షతన ప్రారంభమైన ఈ కార్యక్రమం లో దాదాపుగా 450 మంది విద్యార్థిని విద్యార్థులు 196 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ గుర్తుగా ప్రభుత్వం జాతీయా సైన్స్ డే గా ఫిబ్రవరి 28 ని ప్రకటించిందని అన్నారు విద్యార్థులు శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకుని మేధో మదనం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సమ్మక్క గద్దె సారక్క గద్దె , బ్లడ్ గ్రూపింగ్, మ్యాథమెటికల్ మోడల్స్, సౌరశక్తి, భాషాంశాలు, భౌతిక రసాయన శాస్త్రాలు బోనాలు, బతుకమ్మ, తెలుగు పండుగలు వంటి అనేక అంశాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో వడుప్సా జనరల్ సెక్రెటరీ బిల్లా రవి, ట్రెజరర్ టీ జ్ఞానేశ్వర్ సింగ్ లు హాజరై ప్రసంగించారు కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

# ఓరుగల్లు గడ్డపై నుండి 'రుద్రమ' విజయం..

**భద్రకాళి బండ్ నుంచి మోడల్ రాకెట్ ప్రయోగం..**

**మోడల్ రాకెట్ ప్రయోగాన్ని వీక్షించిన ప్రజాప్రతినిధులు,అధికారులు**

**విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపిన రాకెట్ ప్రయోగం**




వాయిస్ టుడే,హనుమకొండ: ఓరుగల్లు గడ్డపై నుండి తొలిసారిగా మోడల్ రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఏటిడిఆర్ఎల్,కుడా,వరంగల్ నిట్ సమన్వయంతో చేపట్టిన ఈ ప్రయోగం భద్రకాళి బండ్ వేదికగా నిలిచింది. శనివారం సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో 'రుద్రమ' గా నామకరణం చేసి రాకెట్ ను రూపొందించిన శశాంక్ భూపతి,ఏటిడిఆర్ఎల్ బృందం సభ్యులు భద్రకాళి బండ్ వద్ద నుండి ఈ మోడల్ రాకెట్ ను ప్రయోగించారు. మోడల్ రాకెట్ రుద్రమ వేగంగా ఆకాశం వైపు దూసుకెళ్లింది. హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద నగరమైన చారిత్రక వరంగల్ నగరంలో మోడల్ రాకెట్ ప్రయోగాన్ని వీక్షించేందుకు పెద్ద ఎత్తున భద్రకాళి బండ్ వద్దకు విద్యార్థులు,యువత,నగరవాసులు చేరుకున్నారు. వీరందరూ చూస్తుండగానే ఏటిడిఆర్ఎల్ బృందం సభ్యులు రాకెట్ ప్రయోగాన్ని చేపట్టగానే విద్యార్థులు యువత నగరవాసులు ఆసక్తిగా తిలకించారు. రాకెట్ ప్రయోగం విజయవంతంగా నింగి వైపు దూసుకెళ్తుండడంతో ఉత్సాహంగా కేరింతలు పెట్టారు. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా చేపట్టిన రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంతో సరికొత్త చరిత్రను సృష్టించింది. తొలి దశగా చిన్న మోడల్ రాకెట్ ప్రయోగంగా మొదలుపెట్టిన రాకెట్ ప్రయోగం విజయ తీరాలకు చేరడంతో రానున్న భవిష్యత్తులో పెద్ద స్వప్నాలకు నాంది పలికింది. నూతన ఆవిష్కరణలకు,మరింత మంది ఔత్సాహికులను విజ్ఞాన తీరాల వైపు నడిపించేందుకు ఈ ప్రయోగం ఊతమిస్తోంది. భద్రకాళి బండ్ వద్ద రాకెట్ ప్రయోగానికి వేదిక కావడంతో వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లు చేశారు. రాకెట్ ప్రయోగం కౌంట్ డౌన్,ఆకాశం వైపు రాకెట్ సాగే దృశ్యాలను వీక్షించేందుకు డిజిటల్ స్క్రీన్ ను ఏర్పాటు ఏర్పాటు చేశారు. భద్రకాళి బండ్ పై నిర్వహించిన ప్రయోగంలో రాకెట్ ఒకటి రెండు దశల్లో అద్భుతంగా ఎగిరి నిర్దేశిత ఎత్తును చేరుకోగా మూడో దశలో గాలి దుమారం కారణంగా స్వల్ప సాంకేతిక ఇబ్బంది తలెత్తినప్పటికీ చివరకు మొత్తం ప్రయోగ ప్రక్రియ విజయవంతంగా ముగిసింది.

**రాకెట్ ప్రయోగాన్ని వీక్షించిన ఎంపీ,ఎమ్మెల్యే,కలెక్టర్**

భద్రకాళి బండ్ వద్ద మోడల్ రాకెట్ రుద్రమ ప్రయోగాన్ని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్,ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త శేషగిరిరావు,ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా ఫౌండర్ సెక్రటరీ డైరెక్టర్ రఘునందన్ కుమార్,తదితరులు గ్యాలరీ నుండి వీక్షించారు. రాకెట్ ప్రయోగం అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మోడల్ రాకెట్ ప్రయోగం విద్యార్థులు యువతలో విజ్ఞానం పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు భవిష్యత్తు ప్రయత్నాలకు వేదికగా నిలిచిందన్నారు.

# స్థానికులకే 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**కాజీపేట ను రైల్వే డివిజన్ చేయాలి**

**రైల్వేలో వ్యాపార అవకాశాల్లో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**కోచ్ ఫ్యాక్టరీని కొట్లాడి సాధించిన బీఆర్ఎస్ పార్టీ**

**కాంగ్రెస్,బీజేపీ ప్రభుత్వాలు తెలంగాణకు అన్యాయం చేశాయి**

**గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాడుతాం**

**మాజీ మంత్రి హరీష్ రావు,దాస్యం వినయ్ భాస్కర్**



కాజీపేట,వాయిస్ టుడే: ఓరుగల్లుకు ఉద్యమ,చారిత్రాత్మక నేపథ్యం ఉంది..కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మాజీ మంత్రి,బీఆర్ఎస్ నేత తన్నీరు హరీష్ రావు అన్నారు. ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో కాజీపేట చౌరస్తాలో శనివారం నిర్వహించిన 'కొలువుల కోసం కొట్లాట' కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాల కల్పనలో తెలంగాణకు అన్యాయం జరిగితే కచ్చితంగా తిరగబడతామని హెచ్చరించారు. ఇది కేసీఆర్ నాయకత్వంలో జరిగిన తెలంగాణ ఉద్యమ ఫలితం అని పేర్కొన్నారు. ప్రజల పోరాటంతో 1982లో కేంద్ర ప్రభుత్వం వరంగల్‌కు కోచ్ ఫ్యాక్టరీని మంజూరు చేసిందని, ఆ తర్వాత దాదాపు 30 రైల్వే బడ్జెట్లు వచ్చినా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావన మళ్లీ రాలేదన్నారు. దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ ముందు చూపుతో స్థానికంగా నేను ఇక్కడి నాయకులు అందరం కలిసి శ్రీకృష్ణ కమిటీకి కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించడం జరిగిందని మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏపీ పునర్విభజన చట్టం2014 ప్రకారం కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదని,కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం "కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ అవసరం లేదు" అంటూ చాలా సార్లు ప్రకటించిందని,బీజేపీ ప్రభుత్వంలోని కేంద్ర రైల్వే మంత్రులు తెలంగాణలో కోచ్ ఫ్యాక్టరీకి అవకాశమే లేదని ఆనాడు అన్నారని మండిపడ్డారు.

# సంఘమిత్ర హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు






వరంగల్.( వాయిస్‌టుడే) ఫిబ్రవరి 28 : వరంగల్ జిల్లా దేశాయ్‌పేట్ రోడ్డులోని సంఘమిత్ర హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎం. వెంకటేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డి. మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా నోబెల్ బహుమతి గ్రహీత, భౌతిక శాస్త్రవేత్త సి వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ, 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ద్వారా కాంతి పరిక్షేపణ సిద్ధాంతాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప శాస్త్రవేత్త సి.వి. రామన్ అని పేర్కొన్నారు. భౌతిక శాస్త్రంలో చేసిన విశిష్ట సేవలకు గాను ఆయన 1930లో నోబెల్ బహుమతిని అందుకున్నారని తెలిపారు. దేశంలో సైంటిఫిక్ టెంపర్, పరిశోధన, ఆవిష్కరణలకు ప్రోత్సాహం కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వివరించారు. ప్రిన్సిపాల్ మహేందర్ మాట్లాడుతూ, సైన్స్‌కు జీవితాంతం అంకితమైన మహనీయుడు సి.వి. రామన్ ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తి పెంపొందించుకోవాలని, వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులు, నమూనాలను ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అభ్యాస్ హైస్కూల్లో ఘనంగా సైన్స్ డే వేడుకలు

తొర్రూరు, ఫిబ్రవరి 28 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అభ్యాస్ హైస్కూల్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కేతిరెడ్డి సుమలత మాట్లాడుతూ ప్రతి ఏటా ఫిబ్రవరి 28న ఈ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి రామన్ జాతీయ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో వివిధ రకాల నమూనాలు తయారు చేసి ప్రదర్శించడం జరిగిందని వాటిని పరిశీలించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశామని తెలిపారు. విద్యార్థులలో దాగివున్న ప్రతిభ, సృజనాత్మకతను వెలికి తీయడానికి దోహదపడతాయని అన్నారు విజ్ఞాన శాస్త్ర ప్రాధాన్యతను వివరించే విధంగా విద్యార్థులు వివిధ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సైన్స్ నమూనాలు, ప్రదర్శనలను ప్రిన్సిపాల్ కేతిరెడ్డి సుమలత పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఇందులో భాగంగా రాకెట్ నమూనా, ఎలక్ట్రిక్ బెల్, ట్రాఫిక్ సిగ్నల్, తదితర ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి శివకుమార్, యాకుబ్ పాషా, సంధ్యా, వెన్నెల, రజిత, అఖిల్, కృష్ణపసాద్, సంతోష్, అశోక్, చంటి, కె.స్వప్న, కె.మౌనిక, వెంకన్న, మహేందర్, ఎ.స్వప్న, కుమార్, బి.మౌనిక, తదితరుల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## హరిపిరాల హైస్కూల్ లో ఘనంగా సైన్స్ డే వేడుకలు

తొర్రూరు, ఫిబ్రవరి 28 వాయిస్ టుడే : ప్రముఖ శాస్త్ర వేత్త సి. వి రామన్ గారు కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ను పురస్కరించుకొని శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను జెడ్పిహెచ్ఎస్ హరిపిరాల ఉన్నత పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయుడు కొరవి సుధాకరాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ పాఠశాల స్థాయి నుండే సైన్స్ విషయాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ లో రాణిస్తే భవిష్యత్తులో విద్యార్థులకు మంచి అవకాశాలు ఉంటాయని తెలిపారు. అనంతరం విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి పెంచదానికి సైన్స్ ముగ్గుల పోటీలు, వ్యాస రచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుకర్ రెడ్డి, రాజేశ్వర్, సంపత్, కుమార్, సంపత్ కుమార్, రవీందర్, శంకర్, తస్లీమా సుల్తానా, మహేందర్, ఆంజనేయులు, కోటేశ్వరరావు, పిడి రాజు పాల్గొన్నారు.



## కివి పాఠశాలలో సైన్స్ అండ్ కల్చర్ ఎగ్జిబిషన్...

వరంగల్ ( వాయిస్ టుడే) ఫిబ్రవరి 28 : జాతీయ సైన్స్ దినోత్సవన్నీ పురస్కరించుకొని అండర్ రైల్వే ప్రాంతంలో గల కివి పాఠశాలలో సైన్స్ అండ్ కల్చరల్ ఎగ్జిబిషన్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమన్ని పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి ప్రారంభించారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు తయారు చేసినటువంటి 230 సైన్స్ ఎగ్జిబిటులను అయన తిలకించారు. మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ద్వాదశ జ్యోతిర్లింగాలు మరియు నవదుర్గలను కూడా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కూడా ప్రతిబింబించేలా విద్యార్థిని విద్యార్థులు తమ ఎగ్జిబిట్లని కార్యక్రమం లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ పాఠశాల డైరెక్టర్ దాసి రజిని అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## న్యాయ శాస్త్రంలో బోనాల కిషన్‌కు డాక్టరేట్



కేయూ క్యాంపస్, హనంకొండ (వాయిస్ టుడే): కాకతీయ విశ్వవిద్యాలయం న్యాయ శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి బోనాల కిషన్‌కు డాక్టరేట్ పట్టా లభించింది. విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్‌ను అధికారికంగా ప్రకటించారు. డా. బోనాల కిషన్ »»Criminal Justice System in India A Study with Reference to Law and Strategies for the Protection of Witnessµ అనే ప్రస్తుతానికీ అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంపై పరిశోధన పూర్తి చేశారు. ఈ పరిశోధనను న్యాయ శాస్త్ర విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య వై. పద్మజ రాణి పర్యవేక్షణలో సమగ్రంగా రూపొందించారు. ముఖ్యంగా సాక్షుల రక్షణకు సంబంధించిన చట్టపరమైన విధానాలు, అమలు లోపాలు, వ్యవస్థలో సంస్కరణల అవసరంపై విశ్లేషణాత్మకంగా అధ్యయనం చేసినట్లు విశ్వవిద్యాలయ వర్గాలు తెలిపాయి. హనంకొండకు చెందిన డా. బోనాల కిషన్ ప్రస్తుతం అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హోదాలో చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్‌గా తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ (TG`NPDCL), హనంకొండలో విధులు నిర్వహిస్తున్నారు. సేవా రంగంలో బాధ్యతలు నిర్వహిస్తూ విద్యారంగంలో కూడా ప్రతిభ చాటడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా న్యాయ శాస్త్ర విభాగ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డా. బోనాల కిషన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయ వ్యవస్థ బలోపేతానికి, సాక్షుల రక్షణ వ్యవస్థ మెరుగుదలకు తన పరిశోధన దోహదం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# శ్రీ రాజ రాజేశ్వరి మున్నూరు కాపు (కాపు) నిత్యాన్నదాన సత్రం నూతన గదుల నిర్మాణానికి ఉదార విరాళాలు

వేములవాడ : వాయిస్ టుడే వేములవాడలోని శ్రీ రాజ రాజేశ్వరి మున్నూరు కాపు (కాపు) నిత్యాన్నదాన సత్రంలో నూతన గదుల నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో, హైదరాబాద్ నగరానికి చెందిన రెండు కుటుంబాలు ఉదారంగా విరాళాలు అందజేశాయి. నాంపల్లి, హైదరాబాద్‌కు చెందిన రొట్టెల సాయి కుమార్ శిరీష దంపతులు చెరో రూ. 1,50,000లు, అలాగే అంబర్‌పేట్, హైదరాబాద్‌కు చెందిన రొట్టెల రాజేశ్వర్ రావు సరస్వతీ దంపతులు చెరో రూ. 1,50,000లు విరాళంగా అందించి నిర్మాణంలో తమ వంతు సహకారం తెలిపారు. ఈ సందర్భంగా సత్రం వ్యవస్థాపకులు డా. కొండా దేవయ్య పటేల్ మాట్లాడుతూ, దాతృత్వ భావంతో ముందుకు వచ్చిన ఈ కుటుంబాలకు అభినందనలు తెలిపారు. వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సత్రం మేనేజర్ తిరుపతి పటేల్ కర్రు, సంతోష్ పటేల్ మర్రిపెల్లి తదితరులు పాల్గొని దాతలను శుభాభినందనలు తెలుపుతూ సత్కరించారు. నిత్యాన్నదాన సత్రం విస్తరణ ద్వారా భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి.



# కుమ్మెర గ్రామ బాధితులకు ఆర్థిక సహాయం అందించిన ఎంపీ మల్లు రవి



### కుటుంబానికి ఇల్లు, ఒకరికి ఉద్యోగం ఇచ్చేందుకు కృషి చేస్తాననీ హామీ

ముషీరాబాద్ ఫిబ్రవరి 28 : నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో ఇటీవల జరిగిన సంఘటన కు సంబంధించి బాధితులను శనివారం బాగ్లింగంపల్లిలోని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కార్యాలయంలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వంతు సహాయంగా సొంత రూ. లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. బాధితుల కుటుంబానికి ఇల్లు ఒకరికి ఉద్యోగం ఇప్పించేలా కృషి చేస్తాననీ హామీ ఇచ్చారు. బాధితుల రక్షణకై కలెక్టర్, డిజిపి, ఎస్పీలతో మాట్లాడతానని బాధ్యులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ పోలీసులు ఇంతవరకు నిందితులపై కేసు నమోదు చేయలేదని తక్షణమే కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితుల కుటుంబాన్ని పిఓడబ్ల్యు నాయకురాలు సంధ్య, రాఘవేందర్ లు పరామర్శించారు.

## పేదల వైద్య సేవలకు ప్రాముఖ్యత : పద్మారావు గౌడ్...

సికింద్రాబాద్, ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే ప్రతినిధి): : నియోజకవర్గంలోని పేదలకు మంచి వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తున్నామని స్థానిక శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. ఈ మేరకు శనివారం సితఫలమండీ లో ని కుట్టి వెల్లోడి ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా పేరొందిన కుట్టి వెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రికి కొత్త భవన సముదాయాన్ని నిర్మించే పనులు వేగంగా చేపతున్నామని తెలిపారు. అదేవిధంగా లాలాపేట లో రూ. 13.05 కోట్లు, అడ్డగుట్ట లో రూ. 13.05 కోట్ల ఖర్చుతో కొత్త ఆసుపత్రి భవనాల నిర్మాణం పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పనుల్లో నాణ్యతను పాటించాలని, సూపర్ స్పెషాలిటి సేవలు అందించేలా ఏర్పాట్లు జరపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్. సమన్వయకర్త రాజ సుందర్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# మీ కష్టసుఖాల్లో అండగా ఉంటా : ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

### ఉజ్జయిని మహంకాళి టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే...

సికింద్రాబాద్, ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే ప్రతినిధి): మీ కష్ట సుఖాలలో మీకు అండగా ఉంటానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ టైలర్స్ కు హామీ ఇచ్చారు. రాంగోపాల్ పేట డివిజన్ లోని సిల్వర్ డ్రాప్ ఫంక్షన్ హాల్ లో ఉజ్జయిని మహంకాళి టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టైలర్స్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు. తరతరాలుగా బట్టలు కుట్టే పని వృత్తిగా చేసుకొని మేరు కులస్తులు జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఒకప్పుడు చేతి నిండా పనితో ఎంతో సంతోషంగా ఉండే వారని, కానీ రెడీమేడ్ దుస్తుల రాకతో టైలరింగ్ వృత్తి కి కొంత మేర నష్టం కలిగిస్తుందని విచారం వ్యక్తం చేశారు. కులవృత్తులకు చేయూత ఇవ్వాలి, కుల వృత్తులపై ఆధారపడిన కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశం తో కేసీఆర్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేసిందని వివరించారు. టైలర్ లు ఐక్యంగా ఉండాలని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని చెప్పారు. టైలర్స్ డే అంటే ఈ వృత్తిపై ఆధారపడిన వారికి ఒక పండుగ అని, వచ్చే సంవత్సరం నుండి ఈ పండుగను కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, అసోసియేషన్ అధ్యక్షులు రాజయ్య, రవీందర్, ఉపాధ్యక్షుడు శ్యామ్, సభ్యులు కృష్ణ, కిషోర్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, నాయకులు కిషోర్ కుమార్, ఆంజనేయులు, సతీష్, చంద్రప్రకాశ్, అరుణ్ భట్, గణేష్, జనార్దన్, నాగేష్, గంగాపురం మహేష్ తదితరులు పాల్గొన్నారు.







# విజ్ఞానంలోనూ అజ్ఞానాన్ని చొప్పిస్తున్న పాలకులు...

**విజ్ఞానం అభివృద్ధికి మూలం... ప్రొఫెసర్ రామచంద్రయ్య...**

**సైన్స్ పెరుగుతుంది, సౌకర్యాలు అందాల్సిన అవసరం ఉంది...**

**పలు విద్యార్థులు... ఎస్వికే లో నేషనల్ సైన్స్ డే...**




సికింద్రాబాద్, ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే ప్రతినిది): ప్రపంచమంతా విజ్ఞానం వైపు పరుగెడుతోందని అలాంటి సందర్భంలో మన పాలకులు మాత్రం విజ్ఞానం లోనూ అజ్ఞానాన్ని పెంచే ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని ప్రొఫెసర్ రామచంద్రయ్య విమర్శించారు. ఈ మేరకు శనివారం నేషనల్ సైన్స్ డే (సివి రామన్ జయంతి) ని పురస్కరించుకొని తెలంగాణ బాలోత్సవం కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో "శాస్త్ర సాంకేతికత – భారత దేశ భవిష్యత్తు" అంశంపై నిర్వహించిన సెమినార్ కు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్న చందంగా భవిష్యత్తు సమాజం అభివృద్ధి వైపు నడవాలంటే వైజ్ఞానిక విద్యను అభివృద్ధి చేయడం అనివార్యం అన్నారు. మన పాలకులు సిలబస్ లో ఉన్న వైజ్ఞానిక అంశాలను తొలగించి మూఢనమ్మకాలను, అంధ విశ్వాసాలను పొందుపరచడం అవివేకమన్నారు. ఇప్పటికైనా విజ్ఞానాన్ని పెంపొందించే సిలబస్ ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. చిన్నపిల్లల వైజ్ఞానిక ప్రదర్శన ఎనలేని విజ్ఞానాన్ని అందించిందని ప్రొఫెసర్ రామచంద్రయ్య అన్నారు. హైదరాబాద్ మహానగరంలో చదువుకుంటున్న విద్యార్థులు వ్యవసాయంపై అత్యాధునిక శాస్త్ర విజ్ఞానాన్ని ఎలా ఉపయోగించాలనే ప్రదర్శనలను ప్రదర్శింప చేయడం, వాటి గురించి చక్కగా వివరించడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ట్రాఫిక్ తో వస్తున్న సమస్యలు, మైక్రో ప్లాస్టిక్ తో వస్తున్న సమస్యలు – వాటి దుష్ప్రభావాలు, ఏఐ, రోబోటిక్ ఉపయోగాలు వంటి ప్రదర్శనల ద్వారా గొప్ప విజ్ఞానాన్ని అందించారన్నారు. సివి.రామన్, అబ్దుల్ కలాం, విశ్వేశ్వరయ్య వంటి శాస్త్రవేత్తల చరిత్రలు, జీవితం గురించి, వ్యోమగాములు, రచయితలు, సంఘ సంస్కర్తలు, వివిధ రంగాలలో ప్రఖ్యాత నిపుణుల గురించి తెలుసుకోవాలి, వారి అడుగుజాడల్లో నడుస్తూ కష్టపడినపడినప్పుడే దేశ భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. ఇలాంటి విద్యార్థుల భవిష్యత్తు తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కంటే ముందు ప్రభుత్వాలు బాధ్యత వహించాల్సిన అవసరం ఉన్నది కానీ ప్రభుత్వాలు విస్మరిస్తున్నయని అన్నారు. తెలంగాణ బాలోత్సవం కమిటీ కార్యదర్శి ఎన్. సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ బాలస్వామి కమిటీ ఆధ్వర్యంలో నేటి పాఠశాల పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలంటే వైజ్ఞానిక శక్తిని పెంపొందించడమే ప్రధాన ఉద్దేశమన్నారు. అందులో భాగంగానే సంవత్సరం పొడవునా పోటీ పరీక్షలు, నృత్యోత్సవాలు, సాంస్కృతిక అవగాహనపై ఆసక్తిని పెంచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు అవార్డు ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతోందని తెలిపారు. నేటి ప్రతీ విద్యార్థి ఒక శాస్త్రవేత్త, ఒక సామాజికవేత్త, ఆర్థికవేత్త, నీతి నిజాయితీ గల రాజకీయ నాయకులుగా ఎదగాలనీ, ప్రపంచానికే దిశానిర్దేశం చేసే దేశంగా తీర్చిదిద్దే పౌరులుగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, కోయ వెంకటేశ్వర్, సామాజిక కార్యకర్త ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ నేడు పెరుగుతున్న శాస్త్ర సాంకేతికత కారణంగా పాఠశాల స్థాయి విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరమన్నారు. తెలంగాణ బాలోత్సవం కమిటీకి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ... నేడు సైన్స్ పెరుగుతుంది కానీ వాటిని అందిపుచ్చుకునే సౌకర్యాలు ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో 150 ప్రాజెక్టులు, 350 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ బాలోత్సవం కమిటీ సభ్యులు సుజావతి, బుచ్చిరెడ్డి, మహేష్ దుర్గే, 350 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ పద్మావతి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం వార్షికోత్సవ మహోత్సవం

మల్యాల మండలం, లంబాడిపల్లి గ్రామం: వాయిస్ టుడే : లంబాడిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ పద్మావతి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షికోత్సవ మహోత్సవాలు శనివారం రోజు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఈ కార్యక్రమానికి జగిత్యాల మాజీ తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావా వసంత సురేష్ గశ్రీ హాజరై స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాలు, అభిషేకం, అర్చనలు, సహస్రనామార్చన, మహామంగళహారతులతో భక్తి వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఆలయాన్ని పుష్పాలంకరణలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామివారి దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా దావా వసంత సురేష్ మాట్లాడుతూ, గ్రామ దేవాలయాలు ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతకు కేంద్ర బిందువులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. దేవస్థానం అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మహోత్సవంలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, వందలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత మరియు పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వార్షికోత్సవ మహోత్సవం లంబాడిపల్లి గ్రామంలో భక్తి పరవశాన్ని నింపుతూ ఘనంగా కొనసాగుతోంది.



## ఘనంగా శ్రీ పద్మావతి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం వార్షికోత్సవ మహోత్సవం

మల్యాల మండలం, లంబాడిపల్లి గ్రామం: వాయిస్ టుడే : లంబాడిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ పద్మావతి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వార్షికోత్సవ మహోత్సవం శుక్రవారం రోజు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరై స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాలు, అభిషేకం, అర్చనలు, అష్టోత్తర శతనామ పూజలు, మహామంగళహారతులతో వైభవంగా కొనసాగాయి. ఆలయ ప్రాంగణం మొత్తం విద్యుత్ దీపాలతో అలంకరించబడగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. దేవస్థానం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మహోత్సవంలో అన్నదాన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులకు ప్రసాదం పంపిణీ చేయడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, యువత, మహిళలు మరియు పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వార్షికోత్సవ మహోత్సవం గ్రామంలో భక్తి పరవశాన్ని నింపింది.



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనురాగ్ జయంతి ని , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి నూతన మున్సిపల్ చైర్మన్ తంగళ్ల పల్లి శ్రీవాణి రవి కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి.. పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం.**



**దివంగత రొయ్యూరు జోగేశ్వర్ రావు మృతికి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ నివాళులు అర్పించారు. ఆయన కుమారుడు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రొయ్యూరు శేషసాయి, ఆయన కుటుంబ సభ్యులకు విద్యానగర్ లో సంతాపం తెలియజేశారు.**

# ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**సమాన పనికి సమాన వేతనం కల్పించాలి...**

**తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగులు జేఏసీ...**



సికింద్రాబాద్, ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, కార్పొరేషన్ ద్వారా జీతాలు చెల్లించి, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగ భద్రత కల్పించాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులు బిక్షాటన అర్ధనగ్న ప్రదర్శన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా నియమించబడి సంవత్సరాలు గా సంస్థలకు సేవలు అందిస్తున్న, ఐదు నుండి 15 సంవత్సరాల సర్వీసు ఉన్న వారిని సైతం సర్వీస్ నుంచి తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వివిధ శాఖలు సంస్థల్లో పనిచేస్తున్న సుమారు 450000 వేల మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం ఏజెన్సీలను రెన్యువల్స్ ఇవ్వకుండా ఔట్సోర్సింగ్, ఏజెన్సీ వ్యవస్థ ను రద్దు చేసి, నేరుగా కార్పొరేషన్ ద్వారా వేతనాలు చెల్లిస్తే ఉద్యోగాలు భద్రత కలుగుతుందని, ఏజెన్సీలకు కమిషన్ రూపంలో చెల్లించాల్సిన భారీ మొత్తంలో ప్రభుత్వానికి కాదా చేయవచ్చన్నారు. ఉద్యోగులకు ఈపీఎఫ్ ఈఎస్ఐ వంటి ప్రయోజనాలు సక్రమంగా లభించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సర్వీస్ లో మరణించిన వారికి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని, రిటైర్మెంట్ అయిన వారికి 10 లక్షల రూపాయలు ఆత్మ సహాయం అందించాలని కోరుతున్నామన్నారు. ప్రస్తుతం ఉద్యోగులకు అన్ని రకాల సెలవులు కలిపి 15 మాత్రమే ఉన్నాయని వాటిని 30 కి పెంచాలని, శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ, కార్పొరేషన్ ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

**యువత క్రీడల్లో రాణించాలి.... ఓయూ రిజిస్టర్ నరేష్ రెడ్డి...**

**గంజాయి డ్రగ్స్ నిర్మూలనకై యువత భాగస్వామ్యం కావాలి...**

**వాలీబాల్ జాతీయ క్రీడాకారుడు కిరణ్ రెడ్డి...**



సికింద్రాబాద్, ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే ప్రతినిధి): క్రీడలు యువతలో స్నేహభావాన్ని పెంపొదిస్తాయని, యువత క్రీడల్లో రాణించాలని ఓయూ రిజిస్టర్ నరేష్ రెడ్డి సూచించారు. ఈ మేరకు షహీద్ భగత్ సింగ్ స్మారక యువజనోత్సవాల సందర్భంగా డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో శనివారం ఉస్మానియా యూనివర్సిటీలో సి గ్రౌండ్ లో షహీద్ భగత్ సింగ్ హైదరాబాద్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఓయూ రిజిస్టర్ నరేష్ రెడ్డి, వాలీబాల్ మాజీ జాతీయ క్రీడాకారుడు కిరణ్ రెడ్డి, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓయూ రిజిస్టర్ నరేష్ రెడ్డి, వాలీబాల్ జాతీయ మాజీ క్రీడాకారుడు కిరణ్ రెడ్డి లు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా, గంజాయి, డ్రగ్స్ మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండి సంపూర్ణ ఆరోగ్యాని కై విద్యార్థి యువత క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని,స్నేహ భావాన్ని పెంపోదిస్తాయని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థి యువజనుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు, పోరాటాలు చేస్తూనే మరోవైపు విద్యార్థి, యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను, నైపుణ్యాన్ని వెలికితీసేందుకు, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు ఈ క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమాలు చేయడంలో నూ డీవైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ముందుంటుందన్నారు. ప్రభుత్వాలు క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చి క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. అనేకమంది విద్యార్థులు, యువత గంజాయికి డ్రగ్స్ కు బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు దూరమై కుటుంబాలకు భారమవుతున్నారని, యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలన్నారు. గంజాయి డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ఆటలే ముద్దు అని సూచించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, టి 10 సీఈఓ సుందర్ రెండవ మ్యాచ్ ను టాస్ వేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ స్మారక యువజన ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా మార్చి 23వ తేదీ వరకు బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని విద్యార్థి యువత పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.ఎల్ మూర్తి,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లెనిన్, కె.అశోక్ రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జావిద్, మాజీ నాయకులు మహేందర్, జగదీశ్ టి.మహేందర్, విజయ్,ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు నాగేందర్,రాజయ్య,దేవేందర్, రమ్య,రజనీకాంత్,శ్రీమాన్,అర్జున్, శ్రీకాంత్, ప్రవీణ్, అంజి, అశ్వాక్,శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అపోలో ఫార్మసీ వెయ్యి స్టోర్ల మైలురాయి

**హైదరాబాద్, మియాపూర్ లో ఈ స్టోర్‌ను ప్రారంభించిన ఉపాసన కామినేని కొణిదెల**

**తెలంగాణలో 33 జిల్లాల్లో 1000 స్టోర్లు.. 25 లక్షల మంది 24/7 వినియోగదారులు**

**50,000 పైగా నాణ్యమైన మందులు, ఇతర వెల్నెస్ ఉత్పత్తులు**

**ప్రతిరోజూ 1.65 లక్షలకు పైగా మందుల ఆర్డర్లు.. 10,000 మందికి పైగా ఉద్యోగులు**

**రాబోయే మూడేళ్లలో తెలంగాణలో మరో 200 పైగా కొత్త ఫార్మసీ స్టోర్లకు ప్రణాళికలు**

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే) 2026: భారతదేశంలో అతిపెద్ద ఫార్మసీ నెట్‌వర్క్ 'అపోలో ఫార్మసీ' తెలంగాణాలో తన 1,000వ స్టోర్ మైలురాయిని చేరుకుంది. హైదరాబాద్, మియాపూర్ లో ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌ను అపోలో హాస్పిటల్స్ సీఎస్ఆర్ వైస్ చైర్‌పర్సన్ ఉపాసన కామినేని కొణిదెల ప్రారంభించారు. తెలంగాణలోని 33 జిల్లాల్లో అపోలో ఫార్మసీ తన కార్యకలాపాలను విస్తరించింది. రిటైల్, డిజిటల్, సప్లై చైన్ విభాగాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 10,000 మందికి పైగా ఉపాధి కల్పిస్తోంది. ఈ నెట్‌వర్క్ ద్వారా 50,000 పైగా నాణ్యమైన మందులు, ఇతర వెల్నెస్ ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. ఇరవై ఐదు లక్షల మంది 24/7 వినియోగదారులు ఉన్నారు. ప్రాంతీయ నెట్‌వర్క్, సమగ్ర సరఫరా వ్యవస్థతో అపోలో ప్రతిరోజూ 1.65 లక్షలకు పైగా మందుల ఆర్డర్లు అందిస్తోంది. రాబోయే మూడేళ్లలో తెలంగాణలో మరో 200 పైగా కొత్త ఫార్మసీ స్టోర్లను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఉపాసన కామినేని కొణిదెల మాట్లాడుతూ అత్యధిక స్టోర్లు 24 గంటల పాటు పని చేస్తాయన్నారు. అన్ని జిల్లాల్లోనూ మందుల హోమ్ డెలివరీ సదుపాయం కలదన్నారు. పట్టణ ప్రాంతాలతో పాటు సెమీ-అర్బన్ ప్రాంతాల్లో కూడా అత్యవసర వైద్య సేవలను మెరుగుపరచడమే లక్ష్యంగా విస్తరణ చేపట్టామన్నారు. ప్రాంతీయ నెట్‌వర్క్, సమగ్ర సరఫరా వ్యవస్థతో అపోలో ప్రతిరోజూ 1.65 లక్షలకు పైగా మందుల ఆర్డర్లను అందిస్తోందని చెప్పారు. రాబోయే మూడేళ్లలో తెలంగాణలో మరో 200 పైగా కొత్త ఫార్మసీ స్టోర్లను ప్రారంభించనున్నామని తెలిపారు. ఈ విజయం నాణ్యమైన ఆరోగ్య సేవలను అందరికీ చేరువ చేయాలన్న మా నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుందన్నారు. కుటుంబాలు, కమ్యూనిటీలు తమ సొంతంగా భావించే ఒక నమ్మకమైన ఫార్మసీ వ్యవస్థను నిర్మించడమే మా



లక్ష్యమన్నారు. అపోలో ఓమ్నీ ఛానల్ ప్లాట్‌ఫామ్ 'అపోలో 24/7' ద్వారా ప్రజలు తమ ఇంటి వద్దే సమగ్ర వైద్య సేవలను పొందవచ్చన్నారు. ఇందులో అపోలో వైద్యులతో టెలీ-కన్సల్టేషన్లు (వీడియో కాల్ ద్వారా సలహాలు), డయాగ్నస్టిక్ సేవలు, ప్రత్యేక ఇన్సూరెన్స్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# బిన్ తిమ్మాపురం గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించాలి..



**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కోరిన సర్పంచ్ ఎడ్ల వెంకటరెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి) :- భువనగిరి మండలం బి ఎన్ తిమ్మాపురం గ్రామ ప్రజా సమస్యలు భూ నిర్వాసితుల సమస్యలు ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి గ్రామ సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బి ఎన్ తిమ్మాపురం గ్రామ భూ నిర్వాసితులు ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజా సమస్యలు ప్రతి ఒక్కటి దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించడం జరిగింది. త్వరలోనే భూ నిర్వాసితులకు అవార్డులకు సంబంధించిన బడ్జెట్ అందజేస్తామని అన్నారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న ఆర్ఎన్ఆర్ కాలనీ యొక్క సమస్యలు కూడా ఒక్కొక్కటిగా పరిష్కరించే దిశగా పనులు చేస్తున్నామని అన్నారు మ.ఈ కార్యక్రమంలో సర్పంచుల పోరం అధ్యక్షులు పాశం శివానంద్ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి తాహాశీల్దారుగా జగన్మోహన్ ప్రసాద్ శుక్రవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈయన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆఫీసులో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్గా పని చేశారు.**





## రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిసిన యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో...( వాయిస్ టుడే ప్రతినిధి):- హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అనురాగ్ జయంతి శుక్రవారం ఉదయం రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజా ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు పారదర్శకంగా పేదలకు చేరేలా,అర్హులైన వారికి లబ్ది జరిగేలా పని చేయాలని ఈ సందర్భంగా సూచించారు. బృహత్తర బాధ్యతగా భావించి పేదల సంక్షేమం కోసం కృషి చేయాలని మంత్రి నూతన కలెక్టర్ అనురాగ్ జయంతికి సూచించారు.



## శ్రీ సాయి అలేఖ్య ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఎల్బీ స్టేడియంలో రైతుకు వందనం

బషీర్ బాగ్ : ఫిబ్రవరి 28 ( వాయిస్ టుడే ) : తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సౌజన్యంతో శ్రీ సాయి అలేఖ్య ఆర్ట్స్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఎల్బీ స్టేడియంలో రైతుకు వందనం రైతే రాజు పేరిట సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ.. రైతుల కోసం రైతులతో పాదయాత్రను చేసినట్లు తెలిపారు. రైతుల కష్టాలను స్వయంగా తెలుసుకుంటూ వారి కష్టాలకు తగిన ప్రతి ఫలాన్ని చూపే విధంగా ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ భూమి సేద్యంలో తక్కువ నీరు వాడి ఎక్కువగా దిగుబడి వచ్చేటట్టుగా తగు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఏ నిస్వార్థంతో పని చేసే నిత్య కృషి వలుడు రైతు అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులను సత్కరించారు. అంతకముందు 5000 మంది కళాకారులతో రైతుకు నీరాజనం కల్పిస్తూ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ నృత్య ప్రదర్శన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లో చోటు సంపాదించుకుంది. కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, పెద్ది రెడ్డి సినీ నిర్మాత సత్యనారాయణ, వీవీకే బిల్డర్స్ అధినేత విజయ్ కుమార్, హై కోర్ట్ న్యాయవాది వెంకటేశ్వరి శ్రీధర్ సంస్థ అధ్యక్షురాలు అరుణ ఉపద్రష్ట, బొంగి నరేంద్రర్లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో..( వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి మండల నూతన తాసిల్దార్ సిహెచ్ జగన్ ని మర్యాదపూర్వకంగా భువనగిరి తాసిల్దారు కార్యాలయంలో టి పి సి సి( ఎస్ సి )డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని ప్రవీణ్ కుమార్ లు శాలువాలతో సత్కరించి పూల బొకేలతో లక్ష్మి నరసింహ స్వామి లడ్డు ప్రసాదం అందజేశారు. లక్ష్మీ నరసింహ స్వామి కృప వల్ల మీరు ఆయుష ఆరోగ్యాలతో సామాన్య జనాలకు అందుబాటులో ఉండి రెవెన్యూ సర్వీసుల అందించాలని మనస్ఫూర్తిగా అభినందించారు.**



## అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న 2900 మంది

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే): హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం హుడా కాలనీ లో నిర్వహిస్తున్న అన్న ప్రసాద భోజన కార్యక్రమం 173 పూర్తి చేసుకుంది. 173వ శనివారం అన్మదాన కార్యక్రమంలో సుమారు 2900 వేల మంది పాల్గొన్నారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపడుతున్న అన్నదానం కార్యక్రమం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. నిత్యం పనులు చేసుకుంటూ జీవనం గడిపే తమకు ప్రతి వారం ఉచిత భోజనం అందజేయడం పట్ల హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే తత్వం, సైన్స్ పై అవగాహన పెంచుకోవాలి: డాక్టర్ స్నేహ వర్గీస్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28(వాయిస్ టుడే): సుందరయ్య విజ్ఞాన కేంద్రం గచ్చిబౌలి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28సైన్స్ డే ను పురస్కరించుకొని ప్రభుత్వ సెకండరీ పాఠశాల మాదాపూర్ లో సైన్స్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రావు వహించగా ముఖ్య అతిథిగా డాక్టర్ స్నేహ వర్గీస్ (అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ - ఐసిఏఆర్ - సిఆర్ఐడిఏ & సైన్స్ రైటర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ అవగాహన ప్రతి విద్యార్థి కి అవసరం అని ఆలోచనా శక్తి పెంచుకొని ప్రశ్నించడం అలవర్చుకోవాలని ఎందరో శాస్త్రవేత్తలు వారి మేధస్సును ఉపయోగించి సైన్స్ ద్వారా చాలా పరికరాలని కనుగొన్నారని అన్నారు. సర్. సి.వి.రామన్ నోబెల్ గ్రహీత అలాగే ఐన్స్టీన్, మేడం క్యూరీ ఎందరో గొప్ప గొప్ప శాస్త్రవేత్తలు కనుగొన్నారని న్యూట్రాన్లు,పరమాణువులు రసాయనాలపై తదితర విషయాలపై పిల్లలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్వికె బాధ్యులు అనిల్ పాల్గొని మాట్లాడుతూ సైన్స్ పరంగా విద్యార్థులు అవగాహన పెంచుకొని చైతన్యవతం కావాలని ప్రశ్నించే తత్వాన్ని పెంచుకోవాలని వాస్తవాలను గ్రహించి మూఢనమ్మకాలను విడనాడాలని శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం లో అవగాహన పెంచుకోవాలని వీటికి సుందరయ్య విజ్ఞాన కేంద్రం గచ్చిబౌలి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సైన్స్ డే కార్యక్రమం మరియు బాలోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని




తెలిపారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో లైబ్రరీ అందరికి అందుబాటులో ఉందని దీనిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ టీచర్స్ శ్రీదర్ రెడ్డి, రోజా రాణి, మనోహర్ సార్ ఎస్వికె సిబ్బంది ప్రకాష్ విద్యార్థులు 70మంది పాల్గొన్నారు.

# నకిలీ వాహన బీమా రాకెట్ ముఠా గుట్టు రట్టు.. 9మంది అరెస్ట్

## నకిలీ ఏజెంట్లను నమ్మవద్దు: ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్

సైబరాబాద్, ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే): నకిలీ వాహన బీమా పాలసీలు తయారు చేసి ప్రజలను మోసం చేస్తున్న ముఠాను అరెస్టు చేశామని జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ తెలిపారు. ఈ కేసులో మొత్తం తొమ్మిది మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే.. రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి మృణాల్ కుమార్ ఫిర్యాదు మేరకు, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్ఎల్‌బి నగర్, పరిసర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు ప్రముఖ బీమా సంస్థల పేర్లతో నకిలీ వాహన బీమా పత్రాలను తయారు చేసి విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు ఫిర్యాదు ఆధారంగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ సమాచారం ఆధారంగా ప్రత్యేక బృందంతో ఈ నెల 27వ తేదీన ఎన్‌ఎల్‌బి నగర్‌లో దాడులు నిర్వహించి రఘుల రవి, శివ కుమార్, ఎస్. కుర్తి మాణిక్యరావు, కొత్త బాబు రావు, రఘుల మహేష్, తదాకల గిరిధర్ గౌడ్, మోర నరసింహ, కుందుంగారి నాగరాజు, జెర్పుల కిషన్‌లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి భారీగా నకిలీ వాహన బీమా పత్రాలు, స్టాంపులు, వాటి తయారీకి ఉపయోగించే పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అత్యవసరంగా బీమా రెన్యువల్ అవసరమైన వాహనదారులను లక్ష్యంగా చేసుకుని ఈ ముఠా వ్యవస్థీకృతంగా



పనిచేస్తున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఈ ముఠా తో సంబంధం ఉన్న ఇతరులను కూడా విచారించి అరెస్ట్ చేస్తామన్నారు. ఈ నకిలీ పాలసీల వల్ల ప్రజలు మోసపోవడమే కాకుండా ప్రమాదాల సమయంలో చట్టపరమైన, ఆర్థిక సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. వాహన బీమా తీసుకునే ముందు అధికారిక వెబ్‌సైట్లు లేదా కంపెనీ ఏజెంట్ల ద్వారా ధృవీకరణ చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

# విజయవంతంగా ముగిసిన ప్రమాణ-2026

## అలరించిన సాంకేతిక-సాంస్కృతికోత్సవాలు విద్యార్థులలో మిన్నంటిన కోలాహలం

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో, ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన వార్షిక సాంకేతిక-సాంస్కృతికోత్సవాలు (ప్రమాణ-2026) శనివారం నిర్వహించిన ఈడీఎం-డీజే నైట్ తో విజయవంతంగా ముగిశాయి. ఈ రెండు రోజుల వేడుకకు విద్యార్థులు, ఇతరుల నుంచి అద్భుతమైన స్పందన కనిపించింది. గీతం హైదరాబాదు ప్రాంగణాన్ని సాంకేతిక, సృజనాత్మక, సాంస్కృతిక వ్యక్తీకరణ యొక్క శక్తివంతమైన సంగమంగా మార్చింది. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రసిద్ధ చలనచిత్ర దర్శకుడు బోయపాటి శ్రీను ప్రమాణ-2026ను లాంఛనంగా ప్రారంభించి, విద్యార్థులను ఉన్నతాశయాల వైపు ప్రేరేపించేలా స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. ప్రసిద్ధ భారతీయ సినిమా దర్శకుడు, స్క్రీన్ రైటర్ హరీష్ శంకర్ కూడా విద్యార్థులను తమ కలలను ఆసక్తి, ధైర్యంతో అనుసరించాలని ప్రేరేపిస్తూ ఉత్సాహభరిత, ప్రేరణాత్మక ప్రసంగం చేశారు.గ్రాండ్ ఆటో ఎక్స్ పోతో ఆరంభమైన ప్రమాణ-2026, విద్యార్థుల ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసేలా పలు కార్యక్రమాలకు నెలవుగా మారింది. సాంస్కృతిక సాయంత్రాలలో ది డెక్కన్ ప్రాజెక్ట్, హెడ్ లైనర్ బ్యాండ్ ప్రదర్శనలు ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ప్రఖ్యాత నేపథ్య గాయని గీతా మాధుని తన శ్రావ్యమైన గాత్రవిన్యాసంతో అందరినీ మంత్రముగ్ధులను చేశారు. తరువాత హై-ఎనర్జీ డీజే యువతతో చిందులేయించింది. ఇక ముగింపు వేడుక మరింత శోభాయమానంగా మారి విద్యార్థుల కేరింతలతో మార్మోగిపోయింది. కాశ్యప్ ది మ్యూజికల్ సెన్సేషన్, డీజే స్వాట్రెక్స్ ల అద్భుతమైన ప్రదర్శనతో గ్రాండ్ ఫినాలే ఉత్సాహాన్ని రెట్టింపు చేసి, మరపురాని ఈడీఎం అనుభూతిని అందించింది. నృత్యం, సంగీతం, స్కిట్లు, సాంస్కృతిక యుద్ధాలతో ఉన్నత స్థాయి పోటీలు విద్యార్థులకు వారి ప్రతిభ, సృజనాత్మకతను ప్రదర్శించడానికి అసాధారణమైన వేదికను అందించింది. హైదరాబాదు చుట్టుపక్కల కళాశాలల నుంచి విద్యార్థులను



ప్రమాణ-2026 ఆకర్షించి, వారిలో ఆరోగ్యకరమైన పోటీ, సహకార స్ఫూర్తిని పెంపొందించింది. గీతం హైదరాబాద్ నాయకత్వం ఖచ్చితమైన ప్రణాళిక, తిరుగులేని మద్దతు ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేయడానికి దోహదపడింది. ప్రమాణ-2026తో, గీతం మరోసారి ఆవిష్కరణ, ప్రతిభ, సమగ్రాభివృద్ధిని పెంపొందించడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించడమే గాక, సృజనాత్మకత, శ్రేష్ఠతకు కేంద్రంగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది.



## బహదూర్‌పల్లి ఇందిరమ్మ కాలనీలో విజయ గణపతి స్వామి ఉప ఆలయ ప్రతిష్ఠాకుంభాభిషేక మహోత్సవం ::: ముఖ్య అతిథిగా పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 28(వాయిస్ టుడే ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్‌పల్లి ఇందిరమ్మ కాలనీ లోని శ్రీ శ్రీ శ్రీ విజయ గణపతి స్వామి ఆలయంలో నిర్వహించిన ఉప ఆలయ ప్రతిష్ఠా, కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని, స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ విజయ గణపతి స్వామి ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 28(వాయిస్టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ సర్కిల్ పరిధి బహదూర్పల్లి డివిజన్ లోని వినాయక్ నగర్ ఇందిరమ్మ కాలనీలో శ్రీశ్రీశ్రీ విజయ గణపతి స్వామి ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ... విజయ గణపతి స్వామి ఆలయ ప్రతిష్ఠ, కుంభాభిశేక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారుఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు ఎల్లు సత్యనారాయణ, శివనూరి మల్లేష్, ప్యాక్స్ డైరెక్టర్ జీతయ్య, దుండిగల్ సర్కిల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, సత్తయ్య గౌడ్, సోమయ్య, వెంకట్ రావు, శ్యామ్ రావు, మోహన్ రావు, మధు జోగి, శంకర్, వెంకటయ్య, ఖలీం, సద్దాం, శివరామరాజు, ధర్మారెడ్డి, రవి నాయక్, చందు, మరియు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు



**జూబ్లీహిల్స్ 28 ఫిబ్రవరి (వాయిస్ టుడే) రహమత్ నగర్ డివిజన్ పరిధిలోని సంజయ్ నగర్ లో గత 12 సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న నూతన సిసి రోడ్డు సమస్యను పరిష్కరించినందుకు స్థానిక జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు మరియు రహమత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సి.ఎన్ రెడ్డి కు ధన్యవాదాలు తెలిపిన స్థానిక సంజయ్ నగర్ బస్తి కాంగ్రెస్ నాయకులు రాహుల్ నాయక్ , ముద్దంగుల బాల కృష్ణ, డేరంగుల బాలరాజు**

## మాదాపూర్ పోలీస్ సిబ్బందికి

# ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు

శేరిలింగంపల్లి ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే): శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమించే మాదాపూర్ పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ ఆసుపత్రి సౌజన్యంతో సిబ్బందికి ప్రత్యేక



ఆరోగ్య పరీక్షా శిబిరాన్ని శనివారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ నవీన్ రెడ్డి నేతృత్వంలోని వైద్య బృందం ఈ శిబిరంలో పాల్గొని సిబ్బందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సూత్రాలను వివరించారు. ఈ శిబిరంలో భాగంగా సిబ్బందికి రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, షుగర్, రక్తపోటు, కిడ్నీ పనితీరును తెలిపే క్రియాటినిన్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారని పేర్కొన్నారు. పరీక్షల అనంతరం కిడ్నీ సంబంధిత వ్యాధుల నివారణపై నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. రక్తంలో క్రియాటినిన్, సీరమ్ స్థాయిల ప్రాముఖ్యతను వివరించారు. కిడ్నీల ఆరోగ్యానికి ప్రతిరోజూ తగినంత నీరు త్రాగాలని, ఆహారంలో ఉప్పు వినియోగాన్ని గణనీయంగా తగ్గించాలని సూచించారు. ముఖ్యంగా రక్తంలో చక్కెర స్థాయిలను ఎప్పటికప్పుడు నియంత్రించుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను దూరం పెట్టవచ్చని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.



## సైబరాబాద్ లో పోలీస్ అధికారుల పదవీ విరమణ

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28(వాయిస్ టుడే): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో శనివారం జరిగిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు సిబ్బందిని ఘనంగా సన్మానించారు. సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ రిటైర్ అయిన సిబ్బందికి పెన్షన్ పత్రాలను అందజేసి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. పదవీ విరమణ చేసిన వారిలో.. చందానగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ గణపురం శ్యామ్ ప్రసాద్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ కె. నాగేశ్వర్ రెడ్డి, గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ కొండా సత్యనారాయణ గౌడ్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ చిర్రా సత్యనారాయణ ఉన్నారు. పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, సహచరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో నిస్వార్థ సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న అధికారుల అనుభవాలను పంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. విధి నిర్వహణలో పోలీసులు చేసే త్యాగాల వెనుక వారి కుటుంబ సభ్యుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. భవిష్యత్తులో పోలీస్ శాఖకు అవసరమైనప్పుడు రిటైర్డ్ ఉద్యోగులు వారి సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, అడ్మిన్ ఏడీసీపీ ఎఫ్. రెహ్మాన్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సీఏఓ అకౌంట్స్ వెంకట్ రెడ్డి, ఏఓ అడ్మిన్ జ్యోతిర్మణి, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమకర్, సైబరాబాద్ పోలీస్ సహకార సంఘం ఇన్ చార్జ్ జి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## స్నీకర్స్ జోన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 28(వాయిస్టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మహదేవపురం లో నూతనంగా ఏర్పాటు చేసిన స్నీకర్స్ జోన్ (ఫుట్ వేర్) షాప్ ను స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరైన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు షాపు నిర్వాహకులు నవీన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం షాప్ నిర్వాహకులు శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించారు. స్థానిక డివిజన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం- నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి28(వాయిస్ టుడే ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 283 డివిజన్ బి .జె .ఆర్ నగర్ వాసులు శ్రీమతి ఎం.డి నూర్జహాన్ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నది చికిత్సకి సరిపడ్డ డబ్బులు లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 1,75,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 1,75,000/- (ఒక లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు ) సీఎంర్ఫ్ - లోక్ మంజూరి పత్రాలను ఎం.డి నూర్జహాన్ కు ఈరోజు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

ఆదివారం, మార్చి 1, 2026

# రాయికోడ్ విద్యా. పెంపుకు విశేష కృషి చేసిన ఎంఈఓ మనయ్య పదవీ విరమణ

వాయిస్ టుడే, ఝరాసంగం, ఫిబ్రవరి 28:రాయికోడ్ మండల విద్యాశాఖాధికారిగా (MEO) విశేష సేవలందించిన శ్రీ టి. మనయ్య శనివారం. పదవీ విరమణ పొందారు. తన ఉద్యోగ ప్రస్థానంలో చివరి రోజున కూడా ఆయన అంకితభావంతో విధులు నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. సాధారణంగా పదవీ విరమణ రోజున అధికారులు కేవలం వీడ్కోలు కార్యక్రమాలకే పరిమితమవుతారు. అయితే, మనయ్య. తన చివరి రోజున కూడా మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి, విద్యా కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడం ఆయన వృత్తి నిబద్ధతకు నిదర్శనం. అభివృద్ధిలో.తన సేవా కాలమంతా రాయికోడ్ మండల ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఆయన అహర్నిశలు శ్రమించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంపు, మౌలిక వసతుల కల్పన, డిజిటల్ విద్యా సదుపాయాల ప్రవేశపెట్టడం. ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాల సమర్థ నిర్వహణ వంటి అంశాల్లో ఆయన విశేష ఫలితాలు సాధించారు.

పారదర్శక పాలన: సమగ్ర శిక్ష కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేస్తూ, పాఠశాల గ్రాంట్ల వినియోగాన్ని నిరంతరం పర్యవేక్షించారు. విద్యార్థుల వివరాలు, యూడైస్, ఐఎస్ఎంఎస్.వంటి ఆన్‌లైన్ డేటా నమోదు ప్రక్రియలలో ఖచ్చితత్వం ఉండేలా ప్రతి పాఠశాలను తరచూ సమీక్షించేవారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి క్రీడలు, సాంస్కృతిక మరియు పాఠ్యేతర కార్యకలాపాలకు ప్రాధాన్యతనిస్తూ పాఠశాలలకు నిరంతర మార్గనిర్దేశం చేశారు.

ఉపాధ్యాయులకు ప్రేరణ: సహచర ఉపాధ్యాయులతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ, సమస్యల పరిష్కారంలో సరైన దిశానిర్దేశం చేసిన ఆయన అనేక మంది యువ ఉపాధ్యాయులకు ప్రేరణగా నిలిచారు. విద్యా ప్రమాణాల పెంపులో ఆయన చూపిన




క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మండల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు.విద్యాశాఖ సిబ్బంది శ్రీ టి. మనయ్య. సేవలను హృదయపూర్వకంగా కొనియాడారు. ఆయన పదవీ విరమణ జీవితం సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా గడవాలని ఆకాంక్షించారు.

# ధర్మం పేరుతో ఎంపీగా గెలిచి కేంద్రమంత్రి అయ్యి ధర్మం తప్పుతున్న బండి సంజయ్

## బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్



కరీంనగర్, ఫిబ్రవరి 28(వాయిస్ టుడే):రెబల్ గా పోటీ చేస్తే 15 ఏళ్లు సస్పెండ్ చేస్తామన్న బండి సంజయ్ ఏ ధర్మం పేరుతో రెబల్స్ ను బీజేపీ పార్టీలో చేర్చుకున్నారో జవాబు చెప్పాలి. మహిళ ఓట్లతో బిజెపి 30 సీట్లు గెలిస్తే డిప్యూటీ మేయర్ గా మహిళలు పనికిరారా.మహిళలకు డిప్యూటీ మేయర్ పదవి ఇవ్వకుండా ధర్మం తప్పిన బండి సంజయ్ మహిళ లోకానికి క్షమాపణ చెప్పాలి.బీజేపీ నుంచి గెలిచిన 19 మంది మహిళ కార్పొరేటర్లలో ఏ ఒక్కరు డిప్యూటీ మేయర్ కు అర్హులు లేరా, మాజీ మేయర్ ను సునీల్ రావును అవినీతి పరుడన్న బండి సంజయ్ డిప్యూటీ మేయర్ గా ఎలా నియమించారు.ఇది ధర్మం తప్పినట్టు కాదా.గతంలో బి.ఆర్.ఎస్ హయంలో 51వ డివిజన్ లో 16 లక్షలతో మంజూరైన పనిని తన ఘనతగా బండి సంజయ్ చెప్పుకోవడం సిగ్గు చేటు.ఇదే కేంద్ర మంత్రి బండి సంజయ్ గారికి కేంద్రం నుండి నిధులు తెచ్చే శక్తి వారికి ఉన్నట్టయితే వారి ఇంటి చుట్టూ వేసిన రోడ్లన్నీ కూడా మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి ఎందుకు రోడ్లు వేశారు.అబద్ధాలు చెప్పి 30 సీట్లు బీజేపీ గెలిచింది.ధర్మం తప్పిన బండి సంజయ్ ను ఆయన నమ్మే అమ్మవారు కూడా క్షమించదు. కేంద్ర మంత్రిగా బండి సంజయ్ కు చిత్తశుద్ధి ఉంటే పార్టీలకతీతంగా 66 మంది కార్పొరేటర్లను సీఎం వద్దకు తీసుకెళ్లి కరీంనగర్ కార్పొరేషన్ ను అభివృద్ధి చేయాలి.నమ్మక ద్రోహానికి కేరాఫ్ అడ్రస్ డిప్యూటీ మేయర్ సునీల్ రావు అని అతని పట్ల బండి సంజయ్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అనూప్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆరే రవి గౌడ్, చేతి చంద్రశేఖర్,బండ శ్రీకాంత్,తొంటి రాజేందర్, ఎడబోయిన శ్రీనివాసరెడ్డి, హనుమల్ల ఉమా శంకర్,బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు సత్తినేని శ్రీనివాస్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించిన బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాలు

కరీంనగర్, ఫిబ్రవరి 28(వాయిస్ టుడే):బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో టేబుల్ క్యాలెండర్ ను కరీంనగర్ లో మహాత్మ జ్యోతిబాపూలే మైదానంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి పరుశురాం గౌడ్ , జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ జ్యోతి బాపులే మైదానంలో జ్యోతిబాపూలే,సావిత్రిబాయి పూలే విగ్రహాలు నెలకొల్పాలని అప్పటి బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు గంగుల కమలాకర్ కు,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కు,కలెక్టర్ కు, మున్సిపల్ కమిషనర్ కు పళ్ళుమార్లు వినతి పత్రం ఇచ్చిన కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉన్నట్టుగా వినతి పత్రం చెత్తకుండీలకే పరిమితమే తప్ప రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈసారైనా కొత్తగా ఎన్నుకోబడిన మున్సిపల్ మేయర్ ఈ జ్యోతిబాపూలే మైదానంలో ఆది దంపతుల విగ్రహాలు నెలకొల్పాలని పత్రికా ముఖంగా విన్నవించుకుంటున్నామని తెలిపారు. మొన్న జరిగిన నాగ కర్నూల్ లో కుమ్మెర జాతరలో బీసీలపై దాడి చేసి మరణానికి కారణం అయినటువంటి అగ్రకుల రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారందరినీ కఠినంగా శిక్షించాలని దానికి సహకరిస్తున్న ఎమ్మెల్యేలను రాజకీయ నాయకులు రాజీనామా చేయాలని కోరారు. ఈరోజు మేరు కులవృత్తుల సందర్భంగా టైలర్స్ డే శుభాకాంక్షలు తెలిపి మేరు సంఘ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం



జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాదాసు సంజీవ్,జిల్లా కార్యదర్శి వాయిల రాజకుమార్, ఉపాధ్యక్షులు మంతెన కిరణ్, దుప్పటిపల్లి మురళి,యువజన సంఘం పట్టణ అధ్యక్షులు కాసరాజు, విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బోయిని ప్రశాంత్,కొత్తపల్లి మండల అధ్యక్షులు పిసర రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి కుంట చంద్రయ్య,ఆశిష్ గౌడ్ పురుషోత్తం, బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత మేయర్ కోలగాని శ్రీనివాస్

కరీంనగర్, ఫిబ్రవరి 28(వాయిస్ టుడే):హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తీగల గుట్టపల్లిలోని మేయర్ క్యాంప్ కార్యాలయంలో " పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత ప్లాస్టిక్ సంచులను నిషేధిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం"అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్ ను మేయర్ కొలగాని శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు.ఈ సందర్భంగా మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని గుర్తుతెరగాలని మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని అలాగే ప్లాస్టిక్ సంచులను వాడకుండా బట్ట సంచులను వాడాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ధనపురి సాగర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచులను నిర్మూలించడంలో మేయర్ ముఖ్య పాత్ర పోషించాలని విన్నవించడం జరిగింది అని దానికి సానుకూలంగా స్పందించిన మేయర్ తనవంతు కర్తవ్యంగా కరీంనగర్ కార్పొరేషన్ లో ప్లాస్టిక్ సంచులను పూర్తిగా నిర్మూలించడానికి ప్రయత్నం చేస్తానని తెలియజేశారు.ఈ సందర్భంగా మేయర్ ను శాల్వ మెమెంటోతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ సంస్థ సభ్యులు డాక్టర్ గుండా శ్రీనివాస్, టి.తిరుపతి ఎం. శేఖర్ ,ఎం. శ్రీనివాస్ పాల్గొన్నారు.



# 50వ డివిజన్‌ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తా



## చెత్త సేకరణ కోసం నూతన ట్రాక్టర్ డివిజన్ కు కేటాయించిన సందర్భంలో కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు

కరీంనగర్, ఫిబ్రవరి 28(వాయిస్ టుడే):నగరపాలక సంస్థలో 50వ డివిజన్ ను క్లీన్ డివిజన్ గా మార్చి, ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్, కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు.చెత్త సేకరణ నిమిత్తం 50 డివిజన్ కు నూతన నూతన ట్రాక్టర్ కేటాయించిన సందర్భంగా ఆ వాహనాన్ని బోయినపల్లి ప్రవీణ్ రావు ప్రారంభించి మాట్లాడారు.డివిజన్లో చెత్త సేకరణ నిమిత్తం నూతన ట్రాక్టర్ కేటాయించిన కరీంనగర్ నగరకు పాలక సంస్థ మేయర్,కమిషనర్ లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.ముఖ్యంగా డివిజన్లో పారిశుద్ధ్య పనులు,చెత్త సేకరణ కార్యక్రమాలు నిరంతరం సక్రమంగా జరిగేలా చేస్తామన్నారు.తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని ప్రజలను ఆయన ఈ సందర్భంగా కోరారు.రోడ్లపైన చెత్తాచెదారాన్ని వేయవద్దని, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి చెత్తను అందజేయాలని సూచించారు.డివిజన్ ను క్లీన్ డివిజన్ గా మార్చడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు.ప్రజలందరికీ సహాయ సహకారాలతో,సూచనలతో డివిజన్ ను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి నిరంతర కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.



# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సైన్స్ డే వేడుకలు

## ముఖ్యఅతిథిగా డి చక్రపాణి, ఉద్యానవన శాఖ సహాయ సంచాలకులు, హెచ్ఎండీఏ హైదరాబాద్

హైదరాబాద్ 28 ఫిబ్రవరి( వాయిస్ టుడే) : అమీర్ పేట్ శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం జరిగిన నేషనల్ సైన్స్ డే వేడుకల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ డి చక్రపాణి, ఉద్యానవన శాఖ సహాయ సంచాలకులు, హెచ్ఎండీఏ హైదరాబాద్ విచ్చేశారు.ఈ సందర్భంగా చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంతి కిరణ్ ముఖ్య అతిథి ని ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ముఖ్యఅతిథి సైన్స్ నమూనాలను తయారు చేసిన విద్యార్థుల వద్ద వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కూడా ఎంతో ఉత్సాహంగా చక్కగా వాటి పనితీరును తెలిపారు. విద్యార్థులు ఎంత అద్భుతంగా సైన్స్ డే సందర్భం గా నైపుణ్యంతో కూడిన నమూనాలను తయారు చేయడం జరిగిందన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంతి కిరణ్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన కలిగిస్తే వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అందుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డీన్ శ్రీకాంత్ గౌడ్ సి-బ్యాచ్ ఇంచార్జి కళ్యాణి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలకుంట బొట్టు లింగయ్యకు 5 లక్షలు గృహ నిర్మాణం .. ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులు గండికోట కుమార్



హైద్రాబాద్ (వాయిస్ టుడే):సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలకుంట బొట్టు లింగయ్య సుమారు గత 40 సంవత్సరాలగా కాంగ్రెస్ పార్టీకి పని చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కనీసం సొంత ఇల్లు నిర్మించుకోలేని దుస్థితి వారి పరిస్థితి అర్థం చేసుకొని మన ట్రూ లీడర్ కాంగ్రెస్ నాయకులు గండికోట కుమార్ వారి సొంత నిధులతో భవన పునర్నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. ఇచ్చిన మాటని నిలబెట్టుకున్న కుమార్ కి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసిన బొట్టు లింగయ్య మరియు వారి కుటుంబ సభ్యులు. వారి కలను నెరవేర్చి నందుకు బొట్టు లింగయ్య వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మన ట్రూ కాంగ్రెస్ లీడర్ గండికోట కుమార్ మాట్లాడుతూ ఎవరైతే కాంగ్రెస్ పార్టీకి నిజాయితీగా పని చేస్తారో వారికి వారి కుటుంబానికి నేను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాణికేశ్వరి నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వేముల శ్రీనివాస్, ఇరగదిండ్ల నరసింహ, ఆలకుంట వెంకటేష్, కాంగ్రెస్ కార్యకర్తలు, GK టీం సభ్యులు మరియు బస్తీ వాసులు పాల్గొనడం జరిగింది.




# వికసిత్ భారత్ కార్యక్రమం దేశ పురోగతికి తోడ్పడుతుంది

## ::: నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్,ఫిబ్రవరి 28(వాయిస్ టుడే): కేంద్ర ప్రభుత్వంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ 2047 కార్యక్రమం నేపథ్యంలో కరీంనగర్ ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో "వికసిత్ భారత్" కార్యక్రమానికి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ "వికసిత్ భారత్ " కార్యక్రమం వల్ల దేశ ఆర్థిక, సామాజిక, సాంకేతిక అంశాల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.రామకృష్ణ ,జిల్లా యూత్ ఆఫీసర్ వెంకట్ రాంబాబు, కళాశాల ప్రొఫెసర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మేయర్ శ్రీనివాస్ ను సన్మానించిన మున్నూరుకాపు నాయకుడు ముప్పిడి సునీల్ కుమార్

**కరీంనగర్, ఫిబ్రవరి 28(వాయిస్ టుడే): మంకమ్మ తోట మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ముప్పిడి సునీల్ కుమార్ నగర పాలక సంస్థ మేయర్ గా ఎన్నికైన కొలగాని శ్రీనివాస్ ను వారి నివాసంలో మర్యాద పూర్వంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.**



# కేంద్రమంత్రి బండి సంజయ్ గురించి మాట్లాడే అర్హత,స్థాయి చల్లా హరి శంకర్‌కు లేదు

**జనం గుండెల్లో బిజెపి ఉంది బండి సంజయ్ ఉన్నారు**

**బండి సంజయ్ పై అవాకులు చేవాకులు పేలితే ఖబర్దార్**

**బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్**



కరీంనగర్, ఫిబ్రవరి 28(వాయిస్ టుడే):కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గురించి మాట్లాడే నైతిక అర్హత,స్థాయి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చల్లా హరి శంకర్ కు లేదని,ఆయన స్థాయిని మించి విమర్శలు చేసి అవాకులు చేవాకులు పేలితే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని , నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు హరిశంకర్ ఖబర్దార్ అని బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు,కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ ఘాటుగా హెచ్చరించారు. కరీంనగర్లోని మైత్రి హోటల్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సోమిడి వేణు ప్రసాద్ పై వ్యాఖ్యలు చేశారు.మహాశక్తి అమ్మవార్ల ఆశీస్సులు దయ పుష్కలంగా ఉండి,ధర్మబద్ధంగా బండి సంజయ్ ఉండబట్టే రెండుసార్లు కరీంనగర్ ప్రజలు ఆయనను ఆశీర్వదించి ఎంపీగా గెలిపించారని తెలిపారు.జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ లు కలిసి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన బండి సంజయ్ అన్నీ తానై బిజెపి కార్పొరేటర్ల విజయంలో ప్రధాన భూమిక పోషించారన్నారు.ముఖ్యంగా మహిళలు రాజకీయంగా ఎదగడానికి బండి సంజయ్ మంచి అవకాశం ఇచ్చారని,వాళ్లందర్నీ కార్పొరేటర్ లుగా గెలిపించడానికి సంజయ్ ఎంతో శ్రమించారని,నేడు 19 మంది మహిళా కార్పొరేటర్లను చేసిన ఘనత బండి సంజయ్ దేన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ పనితనం గురించి,ఆయన చేస్తున్న అభివృద్ధి గురించి కాంగ్రెస్ ,బిఆర్ఎస్ నాయకులకు అర్థమైతే లేదన్నారు. మెదడు ఉన్నోళ్లకు చెప్తే అర్థమవుతుంది కానీ మెదడు లేని వాళ్లకు ఎంత చెప్పినా అర్థం కాదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. కరీంనగర్ పార్లమెంటులో బండి సంజయ్ చేసిన అభివృద్ధి పనులపై ఓ పుస్తకమే రిలీజ్ చేశారని,ఆ పుస్తకం చదివితే బండి సంజయ్ ఏం చేశారూ.కేంద్రం కరీంనగర్ కోసం ఏం చేసినదనేటోళ్లకు కొద్దిగానైనా జ్ఞానం వస్తుందన్నారు.ముందుగా బండి సంజయ్ కుమార్ గురించి అనవసర వ్యాఖ్యలు చేస్తున్న టిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆ బుక్కును పూర్తిగా చదివి బండి సంజయ్ ఇన్నేళ్లలో ఏమేమి పనులు చేయించారో అనే విషయాన్ని తెలుసుకోవాలని,అవసరమైతే ఆయనకు బుక్కు పంపిస్తామన్నారు. అసలు చల్ల హరి శంకర్ ను జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రెండు చోట్ల ఘోరంగా ఓడగొట్టిన ఇంకా బుద్ధి రాలేదన్నారు. బిఆర్ఎస్ నాయకులను ప్రజలు చి కొడుతున్న బుద్ధి రావడం లేదనీ,ఇంకా గాలి మాటలు మాట్లాడుతూ ప్రజల్లో మరింత చులకన అవుతున్నారన్నారు.కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం సంజయ్ చేస్తున్న కృషిని ప్రధాని మోదీ గుర్తించారనీ,క్యాబినెట్లో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ కి అవకాశం ఇచ్చారని,దేశ నాయకులకు బండి సంజయ్ గురించి అర్థమైంది కానీ,కరీంనగర్లో ఉన్న నాయకులకు అర్థం కాకపోవడం దౌర్భాగ్యమన్నారు.కేంద్రం ఇచ్చిన స్మార్ట్ సిటీ నిధులతో కరీంనగర్ అభివృద్ధి చెందిందా.? అప్పటి బిఆర్ఎస్ కరీంనగర్ అభివృద్ధి కోసం నిధులు ఇచ్చిందా అనే విషయాన్ని టిఆర్ఎస్ నేతలకు దమ్ముంటే స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్మార్ట్ సిటీ కింద పనుల కోసం కేంద్రం తన వాటా డబ్బులు ఇస్తే అప్పటి కెసిఆర్ ప్రభుత్వం ప్రభుత్వం తన వాటా ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు.కరీంనగర్ మున్సిపల్ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన నిధులు ఏమైనా కేటాయించిందా అనే విషయంపై టిఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి అబద్ధాలు చెబితే గెలవలేదని,ప్రజల మనసులో ఉంటే బీజేపీపై, కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్,బండి సంజయ్ పై ఉన్న నమ్మకంతోనే బల్దియాలో విజయం సాధించామన్నారు.ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి విఆర్ఎస్ ఇచ్చారన్నారు. బిఆర్ఎస్ పార్టీ చీఫ్ ,మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఏకైక కూతురు కల్వకుంట్ల కవితనే బిఆర్ఎస్ పార్టీ నమ్మకద్రోహమైన పార్టీగా,అవినీతి పార్టీ అని గగ్గోలు పెడుతుంటే బిఆర్ఎస్ నేతలు ముందు వాటికి సమాధానం చెప్పకుండా,బిజెపిపై వ్యాఖ్యలు చేయడానికి సిగ్గు ఉండాలన్నారు.కరీంనగర్ కార్పొరేషన్ ను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంకల్పంతో ఉన్నారని.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహకారాలతో కరీంనగర్ నగరపాలక సంస్థకు మరింత అభివృద్ధి చేసే దిశలో ఉన్న కేంద్ర మంత్రి సంజయ్ పై ఇకపై బిఆర్ఎస్ నేతలు అనవసర వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఆయన ఘాటుగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎన్నం ప్రకాష్,తాటి ప్రభావతి,గాజె శివరామ్,మేకల వెంకటేశ్,భూపతి రవీందర్,బండ రమణ రెడ్డి,దేవసాని సరస్వతి,కర్రి అనిల్,కోలిపాక శ్రీనివాస్ మీడియా కన్వీనర్ కటకం లోకేష్ పాల్గొనారు.

# విద్యార్థులు పరిశోధన దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

హుజూర్ నగర్ ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే ప్రతినిధి) : విద్యార్థులు చిన్న వయసులోనే పరిశోధన దృక్పథాన్ని పెంపొందించుకోవాలని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు, సిఐ చరమందరాజు అన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవం( సైన్స్ డే) పురస్కరించుకుని నిర్వహించిన సైన్స్ ప్రాజెక్ట్ ల ప్రదర్శనను వార్డు కౌన్సిలర్ దొంతి రెడ్డి పద్మతో కలిసి ప్రారంభించారు. సీవీ రామన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి. సైన్స్ ప్రదర్శనను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన జీవితంలో ప్రతి అడుగులోనూ భాగమై ఉందని అన్నారు. విజ్ఞాన శాస్త్రం సమాజ సమస్యలకు పరిష్కారం మార్గాలను చూపగలదని విద్యార్థులు వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు చిన్ననాటి నుండి మంచి లక్ష్యాలను ఉంచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించి భవిష్యత్తులో దేశాభివృద్ధికి ఉపయోగపడే శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు తోడ్పడతాయని అన్నారు. విద్యార్థులు సైన్స్ పట్ల తమ సృజనాత్మక ను ప్రదర్శిస్తూ పలు ప్రాజెక్టులను రూపొందించారు పర్యావరణ పరిరక్షణ స్మార్ట్ సిటీల నమూనా సౌరశక్తి వినియోగం వర్షపు నీటి సంరక్షణ తదితర అంశాలపై రూపొందించిన నమూనాలు ఆకట్టుకున్నాయి. ప్రతి ప్రాజెక్టు వెనుక ఉన్న సూత్రాలను విద్యార్థులు స్పష్టంగా వివరిస్తూ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి సులవ నాగలక్ష్మి చంద్రశేఖర్, కోడి జ్యోతి ఉపేందర్, డీన్ ప్రేమ్ సాగర్, ప్రైమరీ ఇంచార్జ్ నాగమల్లేశ్వరి పి పి టి ఇంచార్జ్ సంధ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# నకిలీ ఫోన్‌పే ద్వారా మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**వారి వద్ద నుండి 1, లక్ష 26 వేల నగదు ఒక,కారు స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**వివరాలు వెల్లడించిన హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు**

హుజూర్ నగర్, ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే ప్రతినిధి) : హుజూర్ నగర్ నియోజకవర్గంలో నకిలీ ఫోన్ పే ద్వారా పలువురు వ్యాపారస్తుల్ని మోసం చేసిన వ్యక్తులను పట్టుకొని అరెస్టు చేశామని హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో సీఐ చరమంద రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జగ్గయ్యపేటకు చెందిన ఇద్దరు వ్యక్తులు ముత్యాల గోపి, సిద్దాపురం కార్తీక్ అను వ్యక్తులు జలసాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో నకిలీ ఫోన్ పే యాప్ డౌన్లోడ్ చేసుకొని వివిధ ప్రదేశాలకు వెళ్లి కిరాణం సరుకులు కొనుగోలు చేసి తప్పుడు ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించి నమ్మించి మోసం చేశారు. సుమారు పది రోజుల వ్యవధిలోనే మేళ్లచెరువు, మఠంపల్లి, గరిడేపల్లి, హుజూర్ నగర్, మిర్యాలగూడ, త్రిపురారం ప్రాంతాల్లో కిరాణం షాపు వ్యాపారస్తులను నిజమైన ఫోన్ పే అని నమ్మించి నకిలీ ఫోన్ పే ద్వారా మోసం చేశారు. గరిడేపల్లి పీఎస్ పరిధిలోని కిరాణం షాపుకు వీరు కారులో వచ్చి కిరాణం సరుకులు కావాలని నమ్మించి అతని నుండి 25 వేల విలువగల సరుకులు కొనుగోలు చేసి నకిలీ ఫోన్ పే ద్వారా మోసగించారు. గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఏపీ39ఎన్ఎస్0820 నెంబర్ గల కారులో గరిడేపల్లి వైపు వస్తుండగా పట్టుబడి చేసి విచారించగా చేసిన నేరాలు ఒప్పుకున్నారు. వారి వద్ద నుంచి 1,లక్ష 26 వేల నగదు, రెండు సెల్ ఫోన్లు, ఏపీ39ఎన్ఎస్0820 నెంబర్ గల అమేజ్ కారును స్వాధీనం చేసుకొని కోర్టుకు హాజరు పరసనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ ఎస్సై బండి మోహన్ బాబు, గరిడేపల్లి ఎస్సై, చలికంటి నరేష్ ఐడి పార్టీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రజా ట్రస్ట్ చైర్మన్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఫిబ్రవరి 28 : ఈరోజు తానూర్ మండలానికి చెందిన తాడేవార్ గంగాధర్ మరియు బోల్సా గ్రామానికి చెందిన విట్టల్ రావు సతీమణి కళావతి ఇటీవల మరణించడం జరిగింది,విషయం తెలుసుకున్న మోహన్ రావు పటేల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పటేల్ వారి యొక్క కుటుంభ సభ్యులకు పరామర్శించి మృతి కీ గల కారణాలను అడిగి తెలుసుకుని బాధిత కుటుంబాలను ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది.




## మై భారత్ మేరా యువ భారత్

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఫిబ్రవరి–28 వాయిస్ టుడే : సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీవాణి డిగ్రీ పీజీ కాలేజీ లో శనివారం నేషనల్ సైన్స్ డే కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి కళాశాల ఇంచార్జ్ సంతోష్ రజిత ప్రోగ్రాం ఆర్గనైజర్ మహేష్ పాల్గొని జాతీయ సైన్స్ దినోత్సవం రెండు వేల ఇరవై ఆరు విజ్ఞాన శాస్త్రంలో మహిళలు విక్సిత్ భారత్‌ను ఉత్ప్రేరకపరచడం ‘ అనే ఇతివృత్తాన్ని జరుపుకుంటుంది.శాస్త్రీయ పరిశోధనమహిళల నేతృత్వంలోని ఆవిష్కరణల పట్ల నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఇది భారతదేశాన్ని స్వావలంబన భవిష్యత్తు వైపు నడిపిస్తుంది విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస పోటీలు నిర్వహించారు.గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు యువజన సంఘాల నాయకులు సిద్ధార్థ నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి పై విచక్షణ రహితంగా దాడి; సిరిసిల్ల హత్యా ప్రయత్నం చేసిన వ్యక్తుల పై Attempt Murder SC/ST కేసు నమోదు.

రాజన్న సిరిసిల్ల జిల్లా; ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే) సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ ఖ. కృష్ణ మాట్లాడుతూ,తేది 27-02-2026 రోజున అర్ధరాత్రి సమయం లో దీ. నగర్ లో గల జెండా గద్దే వద్ద ఆకునూరి కళ్యాణ్ s/o మోహన్, 26 సం. లు, వాజ మాదిగ, r/o అంబేద్కర్ నగర్ సిరిసిల్ల అనునతడి పై తన స్నేహితులు గొడవపడి ఆకునూరి కళ్యాణ్ ని కులం పేరుతో తిట్టుతూ ఇష్టం వచ్చినట్లు చేతులతో కొట్టి కాళ్ళతో తన్నుతూ బండ రాళ్ళతో విచక్షణ రహితంగా కొట్టి హత్యాప్రయత్నం చేసినారని, తన తల్లి ఆకునూరి పద్మ పిర్యాదు మేరకు Attempt Murder Ê SC/ST కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రరంబించనైనదని సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ ఖ. కృష్ణ తెలిపినారు ఇట్టి కేసు లో ఉన్న ప్రతి ఒక్కరి పై కఠిన చర్యలు తీసుకోబడతా యని తెలిపినారు. చట్ట వ్యతిరేక పనులు ఎవరు చేసిన వారి పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించినారు.



## జాతీయ సైన్స్ దినోత్సవం; వేములవాడ

వేములవాడ; ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, వాణి విద్యాలయంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు సైన్స్ ఫెయిర్లో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ సందర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## న్యూ లక్ష్మీపురంలో పౌర హక్కులపై అవగాహన సదస్సు

ముదిగొండ మండలం ఫిబ్రవరి 28 వాయిస్ టుడే : ప్రతి పౌరుడు తమకు రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకోవాలని, వివక్ష లేని సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రెవిన్యూ ఇన్స్పెక్టర్ కల్యాణి పిలుపునిచ్చారు. శనివారం న్యూ లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పౌర హక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్.ఐ కల్యాణి మాట్లాడుతూ, ముఖ్యంగా ఎస్సీ హక్కులు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు మరియు సమాజంలో ఎదురయ్యే వివక్షలను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి ప్రజలకు వివరించారు. ప్రజలు తమ హక్కుల పట్ల అప్రమత్తంగా ఉన్నప్పుడే ప్రగతి సాధ్యమని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా గోకినేపల్లి ఎస్సీ హాస్టల్ వార్డెన్ గుంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, పౌర హక్కుల అమలు తీరును పరిశీలించడానికి మరియు ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి నెల చివరిలో ఒక గ్రామాన్ని ఎంచుకొని ఇటువంటి సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఈ నెల న్యూ లక్ష్మీపురంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సలీమా ఖాసీం, ఉప సర్పంచ్ రమాదేవి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వార్డు మెంబర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. హక్కుల రక్షణలో గ్రామ పంచాయతీ పాత్ర మరియు బాధ్యతలపై ప్రతినిధులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.



## మత్స్య సహకార సంఘం మహాసభ నిర్వహణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులకు సన్మాన కార్యక్రమం

వేములపల్లి, ఫిబ్రవరి 28 (వాయిస్ టుడే ) వేములపల్లి మండల కేంద్రంలో శనివారం మత్స్య సహకార సంఘం మహాసభను అధ్యక్షుడు పందిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానికంగా ఉన్నటువంటి సంఘ అధ్యక్ష కార్యదర్శులు, సంఘ సభ్యులు హాజరు కావడం జరిగింది. ఈ సభలో 2024 నుండి 2026 వరకు స్థానికంగా ఉన్నటువంటి రెండు చెరువులలో పట్టినటువంటి చేపల పట్టకము అమ్మకముల వివరాలను సంఘ సభ్యులకు తెలియపరచడం జరిగింది. అంతేకాకుండా చెరువులలోని చేపలు అంతుచిక్కని వ్యాధితో చనిపోవడం జరుగుతుందని రాబోయే రెండు నెలల్లో చెరువు నీటిని బయటికి తీసి చేపల మొత్తం పట్టుబడి చేయాలని సంఘ సభ్యులంతా తీర్మానించుకోవడం జరిగింది. సంఘం ఆధ్వర్యంలో గత రెండు నెలల క్రితం నూతనంగా గెలిచినటువంటి స్థానిక సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్, ఉప సర్పంచ్ గుండెబోయిన మల్లయ్య వార్డు సభ్యులను సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దైద సౌలు పుట్టల కొమ్మ ఎంకన్న బస్క బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు